
మీ ప్రకటనలను జనం వాయిస్‌లో ప్రచురించండి
సెల్ నెంబర్: 8121158069
వేలాదిమంది పాఠకులకు చేరువ అవ్వండి!

RNI NO: TGTEL/26/A0383

# డైనమిక్ జనం వాయిస్

తెలుగు దినపత్రిక

DYNAMIC JANAMVOICE
WWW.JANAMVOICE.COM


తెలంగాణ లోని ఉమ్మడి జిల్లాలకు బ్యూరో లు కావలెను
8121158069
మీ ప్రాంతంలో జరుగుతున్న వార్తలను ప్రజల వరకు తీసుకెళ్లండి..
జనం వాయిస్ తో కలిసి ముందుకు సాగండి..!

ప్రచురణ : , తెలంగాణ సంపుటి 01, సంచిక 191, ఎడిటర్ : గట్టు మహేష్ గౌడ్ పేజీలు -08 శుక్రవారం - 14 - ఆగష్టు - 2026 వెల రూ.2/-

## రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నం.. తీవ్ర ఉద్రిక్తత.. 600 మంది విద్యార్థులపై కేసులు నమోదు



- జేపీఎస్సీ, జేఎస్ఎస్‌సీ పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ విద్యార్థుల ఆందోళన
- పాత అసెంబ్లీ నుంచి కొత్త అసెంబ్లీ వైపు ర్యాలీ

## బంగ్లాదేశ్‌లో కరెంట్ కష్టాలు.. భారత్ సహకారం కోరిన పొరుగుదేశం



- బంగ్లాదేశ్‌లో తీవ్ర విద్యుత్ సంక్షోభం
- గ్రామీణ ప్రాంతాల్లో 10 గంటల వరకు కరెంట్ కోతలు
- రాత్రి 8 గంటలకే దుకాణాలు మూసివేయాలని ప్రభుత్వ ఆదేశం

## భారత్‌తో సరిహద్దు వివాదం.. ఒరిజినల్ పత్రాలపై చేతులెత్తేసిన నేపాల్



- సుగౌలీ ఒప్పందం అసలు పత్రాలు తమ వద్ద లేవని తెలిపిన నేపాల్
- భారత్‌తో సరిహద్దు వివాదానికి ఈ ఒప్పందమే కీలకం
- పార్లమెంటులో విషయాన్ని అంగీకరించిన నేపాల్ విదేశాంగ మంత్రి
- ప్రభుత్వ విభాగాల్లో వెతికినా అసలు పత్రాలు దొరకలేదని వెల్లడి

# కాంగ్రెస్ ఉన్నంతకాలం సెక్యులర్ వర్గాలకు మనుగడ

### హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోంది

- "రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది
- గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం
- బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదు
- గత ప్రభుత్వం ఆర్ఎంపీ వైద్యుడిని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సభ్యుడిని చేసింది



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ మిగతా 2 లో



## శ్రీరామకుంట వైకుంఠధామాన్ని ఆహ్లాదకరమైన పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నాం: హరీశ్ రావు

- సిద్దిపేట శ్రీరామకుంట వైకుంఠధామం పనులను పర్యవేక్షించిన హరీశ్
- పనులు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన మాజీ మంత్రి
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం



## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

- ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు
- 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన
- రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు
- చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు



## 'పంచధారల' వారసత్వ సంపదకు ముప్పు.. కేంద్రం జోక్యం చేసుకోవాలి రాజ్యసభలో వైవీ సుబ్బారెడ్డి

- రాజ్యసభలో పంచధారల మైనింగ్ అంశాన్ని లేవనెత్తిన వైవీ సుబ్బారెడ్డి
- వారసత్వ కట్టడాల పరిరక్షణకు మైనింగ్ తక్షణం ఆపాలని డిమాండ్
- కేంద్ర మంత్రులను కలిసి ఫిర్యాదు చేసిన వైసీపీ ఎంపీలు
- అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ పాత్రపై సీబీఐ విచారణకు అభ్యర్థన
- 10 రోజుల్లోగా కేంద్ర బృందం పరిశీలిస్తుందని కేంద్ర మంత్రుల హామీ




## 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు.. ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక

- ఓటరు జాబితా సవరణ పేరుతో జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్న సీఈఓ
- ఫారం తిరస్కరణకు గురైందంటూ రూ.5 కట్టాలని మోసపూరిత సందేశాలు
- బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు చెప్పొద్దని అధికారుల సూచన
- ఎన్నికల సంఘం ఇలాంటి కాల్స్ చేయదని, డబ్బులు అడగదని స్పష్టీకరణ
- అనుమానిత సందేశాలపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి

# కూటమి పాలనలో కుట్ర రాజకీయాలు

### రెడ్‌బుక్ రాజ్యాంగంతో వెన్నుపోటు పార్టీ రెచ్చిపోతుంది

- కుట్ర రాజకీయాలు చేస్తూ విరూపాక్షిని అరెస్ట్ చేయించారు
- చంద్రబాబు అధికార దుర్వినియోగం చేస్తున్నారు
- చంద్రబాబు డైరెక్షన్‌లో వందల మంది పోలీసులు.. దొంగల మాదిరి విరూపాక్షి ఇంటి కిటికీలను ధ్వంసం చేశారు
- భర్తే భార్య బట్టలు చింపుతున్న వీడియో బయటకొచ్చింది




కర్నూలు జిల్లా: రెడ్‌బుక్ రాజ్యాంగంతో వెన్నుపోటు పార్టీ రెచ్చిపోతుందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వ అక్రమ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఆయన మిగతా 2 లో

# ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతాం

### ఇది ఆరంభం మాత్రమే.. గ్రాఫిక్స్ అన్నవాళ్ల కళ్లు తెరిపించేలా అమరావతి

- అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం
- హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాజధాని నిర్మాణానికి ఐదు కీలక సూత్రాలను ప్రకటించిన ముఖ్యమంత్రి
- భూములిచ్చిన రైతుల త్యాగాన్ని కొనియాడిన చంద్రబాబు
- మూడు రాజధానుల విధానంతో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని విమర్శ
- 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపు



అమరావతి: మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం ఆడిన 'మూడు ముక్కల ఆట'తో అమరావతి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు పూర్తిగా విధ్వంసానికి గురయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపి, 30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన ఆనాటి ప్రతిపక్ష నేత, అధికారంలోకి వచ్చాక మాట మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఐదేళ్లలో అమరావతిపై జరిగిన కుట్రలను, విధ్వంసాన్ని మిగతా 2 లో




## ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు.. వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి

- ప్రపంచ ఏనుగుల దినోత్సవంలో పాల్గొన్న పవన్ కల్యాణ్
- దేశంలో ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కి పెరిగిందన్న డిప్యూటీ సీఎం
- మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామని వెల్లడి

అమరావతి: ఏనుగులు కేవలం అడవులకే పరిమితం కాకుండా జీవవైవిధ్యానికి కాపలాదారులుగా, దేశ సంస్కృతి, వారసత్వానికి



## చంచల్‌గూడ స్టీల్ బ్రిడ్జ్‌కు సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి సీఎం రేవంత్ రెడ్డికి వీహెచ్ లేఖ

- చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు కొత్త స్టీల్ బ్రిడ్జ్
- సంగం లక్ష్మీబాయి సేవలు చరిత్రలో మరువలేనివన్న వీహెచ్
- మూడుసార్లు ఎంపీగా గెలిచిన తొలి మహిళగా రికార్డు సృష్టించారని కితాబు

డైనమిక్ జనం వాయిస్
RNI NO: TGTEL/26/A0383
తెలుగు దినపత్రిక
DYNAMIC JANAMVOICE
WWW.JANAMVOICE.COM



## చంచల్‌గూడ స్టీల్ బ్రిడ్జ్‌కు సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి

హైదరాబాద్: హైదరాబాద్ నగర పరిధిలోని చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు నూతనంగా నిర్మించిన స్టీల్ బ్రిడ్జ్‌కు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, విద్యావేత్త సంగం లక్ష్మీబాయి పేరుతో నామకరణం చేయాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా లేఖ రాశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో, ఆ తర్వాత సమాజ సేవలో సంగం లక్ష్మీబాయి అందించిన నిరుపమాన సేవలు చరిత్రలో మరపురానివని వీహెచ్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ నేలకు చెందిన వీరనారిగా, నిజాం నిరంకుశత్వానికి, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే కాకుండా, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష కూడా అనుభవించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా అల్వాల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఉప విద్యామంత్రిగా సేవలు అందించారని, మెదక్ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు ఎంపీగా గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన తొలి మహిళగా రికార్డు సృష్టించారని వివరించారు. సైదాబాద్‌లో 'ఇందిరా సేవా సదన్' నెలకొల్పి వేలాది మంది పేద బాలికలకు ఆశ్రయం, విద్య అందించిన మహోన్నత వ్యక్తి ఆమె అని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉన్నందున, గతంలో విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన సంగం లక్ష్మీబాయి పేరును చంచల్‌గూడ - సంతోష్‌నగర్ స్టీల్ బ్రిడ్జ్‌కు నామకరణం చేస్తే ప్రజామోదం లభించడంతో పాటు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని వీహెచ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజ్ఞప్తిపై తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎంను కోరారు.

### 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు..
## ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం హెచ్చరించారు. నగదుతో పాటు సున్నితమైన బ్యాంకింగ్ వివరాలను దొంగిలించేందుకు కొందరు మోసపూరిత ఫోన్ కాల్స్, సందేశాలు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత విధానాల గురించి సీఈఓ కార్యాలయం సవివరంగా వెల్లడించింది. "ఓటరు గుర్తింపు కార్డులోని వివరాలు, 'సర్' ఫారంలోని వివరాలతో సరిపోలడం లేదని, అందుకే మీ దరఖాస్తు తిరస్కరణకు గురైందంటూ ఓటర్లకు సందేశాలు పంపుతున్నారు. సవరణ కోసం ఒక నంబర్‌కు కాల్ చేయాలని లేదా వాట్సాప్ లింక్‌పై క్లిక్ చేయాలని వారు సూచిస్తున్నారు. ఆ తర్వాత, నామమాత్రంగా రూ.5 చెల్లించాలని కోరుతూ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డుల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సీవీవీ నంబర్లు, ఏటీఎం పిన్‌ల వంటి అత్యంత రహస్య సమాచారాన్ని కాజేసే ప్రయత్నం చేస్తున్నారు" అని సీఈవో వివరించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కానీ, తెలంగాణ సీఈఓ కార్యాలయం కానీ ఓటర్లకు ఇటువంటి సందేశాలు పంపదని, ఫోన్ కాల్స్ చేయదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటువంటి మోసపూరిత సమాచారాన్ని నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను పంచుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడితే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా ఉచితమని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ఇటువంటి మోసాలు జరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని, ముఖ్యంగా వృద్ధులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారిక ఈసీఐ ప్లాట్‌ఫారమ్‌లను సంప్రదించాలని లేదా నేరుగా తమ బూత్ స్థాయి అధికారులను కలవాలని అధికారులు సూచించారు.

### శ్రీరామకుంట వైకుంఠధామాన్ని ఆహ్లాదకరమైన
## పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నాం: హరీశ్ రావు

హైదరాబాద్: సిద్ధిపేట శ్రీరామకుంట వైకుంఠధామాన్ని సరికొత్త రీతిలో ఒక ఆహ్లాదకరమైన పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నామని మాజీ మంత్రి, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. సిద్దిపేట పట్టణ పరిధిలోని శ్రీరామకుంట శ్మశానవాటికలో సాగుతున్న సుందరీకరణ పనులను ఆయన ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన... మిగిలిన పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శ్మశానవాటిక ప్రాంగణంలో పచ్చదనం పెంచేలా మరిన్ని మొక్కలు నాటాలని హరీశ్ సూచించారు. ప్రజల రాకపోకలకు వీలుగా సీసీ రోడ్లు, భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దహన సంస్కారాల కోసం వచ్చే ప్రజలు వెలుతురు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా... వెంటనే సరైన లైటింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. వీటితో పాటు టాయిలెట్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి శుభ్రత ఉండేలా చూడాలన్నారు. పర్యావరణహిత పద్ధతిలో బయోగ్యాస్ ద్వారా దహన సంస్కారాలు నిర్వహించేలా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.

### 'పంచధారల' వారసత్వ సంపదకు ముప్పు.. కేంద్రం జోక్యం చేసుకోవాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పంచధారల వారసత్వ ప్రాంతం సమీపంలో మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ వైసీపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై పార్టీ సీనియర్ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి గురువారం రాజ్యసభలో గళం విప్పారు. ప్రాచీన బౌద్ధ స్థూపాలు, ఆలయాలను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని, మైనింగ్‌ను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. మినరల్స్ సవరణ బిల్లు, 2026పై జరిగిన చర్చలో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. పంచధారలలోని బౌద్ధ క్షేత్రం, పురాతన ధర్మలింగేశ్వర స్వామి ఆలయానికి అతి సమీపంలో మైనింగ్ జరుగుతోందని సభ దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ ప్రాంగణం గుండా ప్రవహించే ఐదు సహజ నీటి ప్రవాహాల వల్లే ఆ ప్రాంతానికి 'పంచధారల' అని పేరు వచ్చిందని, ప్రస్తుత మైనింగ్ కార్యకలాపాలతో ఆ పవిత్ర జలధారలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో వెంటనే తనిఖీలు చేపట్టాలని, పర్యావరణ ప్రభావంపై సమగ్ర అధ్యయనం చేయాలని, అన్ని అనుమతులను పునఃపరిశీలించాలని కోరారు. ఈ అధ్యయనాలు పూర్తయ్యే వరకు మైనింగ్‌ను నిలిపివేయాలని ఆయన స్పష్టం చేశారు. ఖనిజ సంపద ప్రజలదని, దాని నిర్వహణలో పారదర్శకత ఉండాలని సుబ్బారెడ్డి అన్నారు. మైనింగ్ విధానాలను రూపొందించేటప్పుడు రాష్ట్రాల ఆదాయానికి, స్థానిక ప్రజల జీవనోపాధికి, పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని గుర్తుచేశారు. అంతకుముందు, ఇదే అంశంపై వైసీపీ ఎంపీలు గొల్ల బాబూరావు, గుమ్మ తనూజారాణి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తదితరులు ఢిల్లీలో కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మైనింగ్, బ్లాస్టింగ్ వల్ల పవిత్ర జలధారలు దెబ్బతింటున్నాయని అధికారిక వివరాలతో సహా మంత్రులకు వివరించారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రులు.. పది రోజుల్లోగా ఒక కేంద్ర బృందాన్ని పంపి మైనింగ్ కార్యకలాపాలను పరిశీలిస్తామని, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వైసీపీ నేతలు తెలిపారు. ఈ వ్యవహారంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాత్రపై సీబీఐ విచారణ జరిపాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. కింది స్థాయి అధికారులను సస్పెండ్ చేస్తే సరిపోదని, అక్రమ తవ్వకాలకు నిజంగా కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం సుమారు రూ. 250 కోట్ల జరిమానా విధించాల్సి ఉండగా, సీఎం రమేశ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరగాలని ఆయన కోరారు.

### బంగ్లాదేశ్‌లో కరెంట్ కష్టాలు..
## భారత్ సహకారం కోరిన పొరుగుదేశం

ఢిల్లీ: పొరుగు దేశమైన బంగ్లాదేశ్ ప్రస్తుతం తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా రాజధాని ఢాకా మినహా ఇతర గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 9 నుంచి 10 గంటల పాటు విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. విద్యుత్ పొదుపులో భాగంగా రాత్రి ఎనిమిది గంటలకే షాపింగ్ మాల్స్, దుకాణాలు, మార్కెట్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంధన కొరతను అధిగమించేందుకు అదనపు డీజిల్ సరఫరా చేయాలని భారత్‌ను అభ్యర్థించింది. దేశంలో విద్యుత్ డిమాండ్ 18,000 మెగావాట్లకు చేరగా, సరఫరా మాత్రం 13,000 మెగావాట్లకే పరిమితమైంది. సహజవాయువు కొరత కారణంగా సుమారు 1,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. గత నెలలో ఒక టెర్మినల్‌లో సంభవించిన అగ్నిప్రమాదం వల్ల ఎల్ఎన్‌జీ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీనికి తోడు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రెండు ఎల్ఎన్‌జీ నౌకలు కూడా సకాలంలో అన్‌లోడ్ చేయలేకపోయాయి. మైమెన్సింగ్, బరిశాల్, రంగ్‌పూర్, సిల్హెట్ వంటి ప్రాంతాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ఆగ్రహానికి గురైన స్థానికులు విద్యుత్ కార్యాలయాలపై దాడులకు పాల్పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ సంక్షోభం పరిశ్రమలు, రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా రొయ్యల సాగులో ఏరేటర్లు పనిచేయకపోవడంతో రైతులు భారీగా నష్టపోతున్నారు, వస్త్ర పరిశ్రమ ఉత్పత్తికి కూడా తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఇండియా-బంగ్లాదేశ్ ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్ ద్వారా అదనపు డీజిల్ పంపాలని బంగ్లాదేశ్ ఇంధన శాఖ మంత్రి ఇక్బాల్ హసన్ మహమూద్ భారత హైకమిషనర్‌ను కోరారు. ప్రస్తుతం ఉన్న ఒప్పందం ప్రకారం భారత్ ఏటా 1,80,000 మెట్రిక్ టన్నుల డీజిల్‌ను బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తోంది.

## కేసీఆర్ పేరుందని పథకాలను పక్కన పెట్టడం బాధాకరం

సిరిసిల్ల: ప్రభుత్వాలు మారినా... గతంలో చేపట్టిన మంచి సంక్షేమ పథకాలను కొనసాగించడమే నిజమైన పరిపాలన లక్షణమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాలతోపాటు సిరిసిల్లలో ఆయన విస్తృతంగా పర్యటించారు. తొలుత వీర్నపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. వైఎస్ హయాంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను భారాస అధికారంలోకి వచ్చాక రద్దు చేయలేదు.. ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేసి కొనసాగించాం. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పేరుందని.. 'కంటి వెలుగు', 'కేసీఆర్ కిట్' పథకాలను పక్కనపెట్టడం బాధాకరం. 'కంటి వెలుగు'ను సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా కొనసాగిస్తాం" అని తెలిపారు. సిరిసిల్లలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన నేత కార్మికుడు వెంకటేశం కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి.. మృతుడి కుమార్తె పేరిట రూ.3 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... "రాజకీయ లబ్ది కోసమే హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు కుట్రలు పన్నారు. ఇందులో అరెస్టయింది చిన్న నాయకులు, పాత్రధారులు మాత్రమే. దీనివెనుక పెద్ద నాయకుల హస్తముంది. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా వెంకటేశం కుటుంబానికి న్యాయం చేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతాం

ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపి, 30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన ఆనాటి ప్రతిపక్ష నేత, అధికారంలోకి వచ్చాక మాట మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఐదేళ్లలో అమరావతిపై జరిగిన కుట్రలను, విధ్వంసాన్ని పూసగుచ్చినట్టు వివరించారు.

అసెంబ్లీలో ఒక మాట.. బయట మరో నాటకం

గత ప్రభుత్వ తీరును ఎండగడుతూ చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఆనాడు అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు, రాజధానికి 30 వేల ఎకరాలు చాలదు, 40-50 వేల ఎకరాలు ఉండాలని ఆనాటి ప్రతిపక్ష నాయకుడు గొంతెత్తారు. తాను కూడా ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని నాటకాలు ఆడారు. కానీ, ఎన్నికల్లో గెలిచిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారు. ఈ చర్య నన్ను తీవ్రంగా బాధించింది" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే అమరావతిని చంపేయాలని చూశారని, ఈ క్రమంలో రైతుల త్యాగాలను అవమానించారని మండిపడ్డారు.

గ్రాఫిక్స్ అన్నవాళ్లే తలదించుకుంటారు

అమరావతి నిర్మాణ ప్రణాళికలను 'గ్రాఫిక్స్' అని ఎగతాళి చేసిన వారిపై చంద్రబాబు తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. "మేము ప్రపంచ స్థాయి నమూనాలతో ఐకానిక్ భవనాలు ప్లాన్ చేస్తే, వాటన్నిటినీ గ్రాఫిక్స్ అన్నారు. ఆ గ్రాఫిక్స్ నిజమైతే వారి పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఈరోజు ప్రారంభమైన ఈ రాజమార్గమే వారికి సమాధానం చెబుతుంది" అని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి సహకరించిన సింగపూర్ ప్రభుత్వంపై కూడా గత పాలకులు వేధింపులకు పాల్పడ్డారని, వారిని కూడా ఇబ్బంది పెట్టే దుస్థితికి దిగజారారని చంద్రబాబు ఆరోపించారు. అంతర్జాతీయంగా రాష్ట్ర పరువును మంటగలిపారని విమర్శించారు.

రైతుల ఉద్యమం చారిత్రాత్మకం

అమరావతి కోసం రైతులు చేసిన పోరాటాన్ని చంద్రబాబు కొనియాడారు. "చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఉద్యమం ఏదైనా




ఉందంటే అది అమరావతి రైతుల ఉద్యమమే. మీరు పడిన కష్టాలు నేను కళ్లారా చూశాను. మీకు అండగా నిలవడానికి పార్టీ ఖాతాలో డబ్బులు లేని సమయంలో నేను జోలె పట్టి డబ్బులు వసూలు చేసి న్యాయపోరాటానికి సహకరించాను. నా భార్య సైతం తన చేతి గాజులు తీసి ఉద్యమానికి విరాళంగా ఇచ్చింది. అలాంటి మీ త్యాగాల పునాదులపైనే ఈ రాజధాని మళ్లీ నిలబడుతోంది. మీ పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చిన్న చిన్న న్యాయపరమైన అడ్డంకులు సృష్టించి ప్రాజెక్టును ఆపాలని చూసినా, ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని హైకోర్టు సైతం స్పష్టం చేసిందని గుర్తుచేశారు.

ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి

అమరావతి కేవలం ఒక నగరం కాదని, అదొక అద్భుతమైన భవిష్యత్ దర్శనమని చంద్రబాబు అన్నారు. ఐదు ప్రధాన సూత్రాలతో దీనిని నిర్మించనున్నట్లు తెలిపారు.

1. నో పోల్స్ సిటీ: రోడ్లపై కరెంట్ స్తంభాలు, వైర్లు కనిపించకుండా అండర్‌గ్రౌండ్ డక్ట్ వ్యవస్థ. 2. బ్లూ సిటీ: కృష్ణా, గోదావరి జలాలతో నగరం మొత్తం నీటి వనరులతో కళకళలాడటం. 3. గ్రీన్ సిటీ: 50 శాతానికి పైగా పచ్చదనంతో, అత్యుత్తమ జీవవైవిధ్యంతో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలపడం. 4. గ్రీన్ ఎనర్జీ: సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలతో 'నెట్ జీరో కార్బన్' నగరంగా తీర్చిదిద్దడం. 5. నాలెడ్జ్ ఎకానమీ: డీప్ టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, ఉన్నత విద్యాసంస్థలతో విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మార్చడం. ఈ ఐదు సూత్రాలతో అమరావతిని భారతదేశంలోనే కాకుండా, ప్రపంచంలోని టాప్-5 రాజధానుల్లో ఒకటిగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్ సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిస్వార్థంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈరోజు వేసింది మొదటి అడుగేనని, ఇకపై అమరావతి అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలను నెరవేర్చే సంకల్ప సిద్ధికి కేంద్రంగా అమరావతి నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

"అనే నేను" - ప్రతి పౌరుడూ సైనికుడే

2047 నాటికి భారతదేశం వికసిత భారత్‌గా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలని ఆకాంక్షించిన చంద్రబాబు, ఈ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఒక్కరూ '... అనే నేను' (మీ పేరు చెప్పుకుని) అని ఒక సంకల్పం తీసుకోవాలి. మీ అభివృద్ధి, మీ కుటుంబం, మీ రాష్ట్రం, మీ దేశం కోసం ఏం చేస్తారో ప్రతిజ్ఞ చేయాలి. ఆ సంకల్పాన్ని ప్రతిరోజూ గుర్తుచేసుకుంటూ పనిచేయాలి. దేశ నిర్మాణంలో భాగస్వాములు కావడం అంటే యుద్ధాలు చేయడం కాదు. రైతు బాగా పంట పండిస్తే, విద్యార్థి బాగా చదువుకుంటే, ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో రాణిస్తే అదే నిజమైన దేశభక్తి" అని స్పష్టం చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, తిరంగా ర్యాలీలతో స్ఫూర్తిని నింపాలని కోరారు. ముఖ్యమంత్రి తన ప్రసంగం చివర్లో, ఈ రహదారి ప్రారంభోత్సవం అభివృద్ధి ప్రస్థానంలో తొలి అడుగు మాత్రమేనని, ఇక్కడి నుంచి ప్రతి రోజూ అమరావతి నిర్మాణం కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాలుపంచుకున్న రైతులు, ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, "భారత్ మాతాకీ జై, తెలుగు తల్లికి జై, జై అమరావతి" నినాదాలతో తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఉన్నంతకాలం సెక్యులర్ వర్గాలకు మనుగడ

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారు. గత ప్రభుత్వం ఆర్ఎంపీ వైద్యుడిని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సభ్యుడిని చేసింది. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్-1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### భారత్‌తో సరిహద్దు వివాదం..
## ఒరిజినల్ పత్రాలపై చేతులెత్తేసిన నేపాల్

ఢిల్లీ: భారత్‌తో దశాబ్దాలుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదం నేపథ్యంలో నేపాల్ ప్రభుత్వం ఇరకాటంలో పడింది. ఇరు దేశాల మధ్య సరిహద్దులను ఖరారు చేసిన 1816 నాటి చారిత్రక సుగౌలీ ఒప్పందానికి సంబంధించిన అసలు పత్రాలు తమ వద్ద ఉన్నాయో లేదో స్పష్టంగా తెలియదని నేపాల్ ప్రభుత్వం పార్లమెంటుకు వెల్లడించింది. లిపులేఖ్, కాలాపానీ, లింపియాధురా ప్రాంతాలపై భారత్‌తో వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. నేపాల్ విదేశాంగ మంత్రి షిశిర్ ఖనాల్ ఈ విషయాన్ని ప్రతినిధుల సభలో స్వయంగా వెల్లడించారు. కొన్ని ఒప్పందాలకు సంబంధించిన రికార్డులు నేషనల్ ఆర్కైవ్స్‌లో ఉన్నప్పటికీ, అవి అసలైన ఒప్పంద పత్రాలా కాదా అనే విషయంపై స్పష్టత లేదని ఆయన పేర్కొన్నారు. సుగౌలీ ఒప్పందంతో పాటు, 1950 నాటి శాంతి, స్నేహ ఒప్పంద పత్రాలు కూడా తమ వద్ద ఉన్నట్టు కొన్ని రికార్డుల ద్వారా తెలుస్తోందని.. అయితే, పార్లమెంటరీ కమిటీ ఆర్కైవ్స్, మ్యూజియంలు, వివిధ మంత్రిత్వ శాఖలలో శోధించినప్పటికీ, ఈ రెండు కీలక ఒప్పందాల అసలు ప్రతులు లభ్యం కాలేదని వివరించారు. 1814-16 మధ్య జరిగిన ఆంగ్లో-నేపాల్ యుద్ధం అనంతరం సుగౌలీ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, కాళీ (మహాకాళి) నదిని నేపాల్ పశ్చిమ సరిహద్దుగా నిర్ణయించారు. అయితే, ఆ నది లింపియాధురా వద్ద ఉద్భవిస్తుందని, కాబట్టి కాలాపానీ, లిపులేఖ్ ప్రాంతాలు తమవేనని నేపాల్ వాదిస్తోంది. దీనికి భిన్నంగా, లిపులేఖ్ సమీపంలోని నీటి బుగ్గల నుంచి నది ప్రారంభమవుతుందని, చారిత్రక పరిపాలనా రికార్డుల ప్రకారం ఈ ప్రాంతాలు ఉత్తరాఖండ్‌లో భాగమని భారత్ స్పష్టం చేస్తోంది. 2020లో ఈ మూడు ప్రాంతాలను కలుపుతూ నేపాల్ తన నూతన రాజకీయ పటాన్ని విడుదల చేయగా, భారత్ దానిని తీవ్రంగా తోసిపుచ్చింది. ఇటీవల లిపులేఖ్ మీదుగా వాణిజ్యాన్ని పునఃప్రారంభించేందుకు భారత్, చైనాలు అంగీకరించడంపై నేపాల్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో అసలు ఒప్పంద పత్రాలపై స్పష్టత లేకపోవడం, అంతర్జాతీయ వేదికలపై తమ వాదనలను బలంగా వినిపించే విషయంలో నేపాల్‌ను బలహీనపరిచే అంశంగా మారింది.

### రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నం.. తీవ్ర ఉద్రిక్తత..
## 600 మంది విద్యార్థులపై కేసులు నమోదు

ఢిల్లీ: ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ), ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జేఎస్ఎస్సీ) నిర్వహించిన పోటీ పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు జరిగాయంటూ ఆరోపిస్తూ రాంచీలో చేపట్టిన విద్యార్థుల ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. నిరుద్యోగ అభ్యర్థులు పెద్ద ఎత్తున చేపట్టిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో... పోలీసులు ఏకంగా 600 మంది ఆందోళనకారులపై కేసులు నమోదు చేశారు.

జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, వివాదాస్పద పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు రాంచీలోని పాత అసెంబ్లీ భవనం నుంచి కొత్త అసెంబ్లీ భవనం వైపు మార్చ్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని ముందుకు వెళ్లేందుకు విద్యార్థులు యత్నించడంతో తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆందోళనకారులను అడ్డుకోవడానికి పోలీసులు లాఠీఛార్జ్, వాటర్ క్యానన్లు, పదే పదే టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. ఈ ఘర్షణలో పలువురు విద్యార్థులతో పాటు భద్రతా సిబ్బందికి కూడా గాయాలయ్యాయి. ఈ క్రమంలో, అసెంబ్లీ వద్ద జరిగిన హింస, విధ్వంసం, శాంతిభద్రతల విఘాతంపై పోలీసులు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి ముందస్తు అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించడం, పోలీసులపై రాళ్లు రువ్వడం వంటి తీవ్ర ఆరోపణలతో 100 మంది కీలక నాయకులతో పాటు మరో 500 మంది విద్యార్థులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

### మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా..
## పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

ఢిల్లీ: పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది. 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు. కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది. అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి. చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

### ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు..
## వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి

అమరావతి: ఏనుగులు కేవలం అడవులకే పరిమితం కాకుండా జీవవైవిధ్యానికి కాపలాదారులుగా, దేశ సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వన్యప్రాణుల సంరక్షణ, మానవ-ఏనుగుల సంఘర్షణ నివారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్ల, 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందని, అలాగే 150 ఏనుగుల కారిడార్లను గుర్తించి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 132 నుంచి 142 వరకు అడవి ఏనుగులు ఉన్నాయని వెల్లడించారు. పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా మారిన మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ముసలివాగు వద్ద ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వీటి సహాయంతో 50కి పైగా ఆపరేషన్లు నిర్వహించి మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'హనుమాన్' కార్యక్రమంలో భాగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలతో పాటు ఏడు ప్రత్యేక వన్యప్రాణుల అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వీటి ద్వారా ఇప్పటివరకు 200కు పైగా వన్యప్రాణులను రక్షించడంతో పాటు 30కి పైగా ప్రత్యేక ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఏనుగుల సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంగా మారాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## కూటమి పాలనలో కుట్ర రాజకీయాలు

కర్నూలు జిల్లా: రెడ్‌బుక్ రాజ్యాంగంతో వెన్నుపోటు పార్టీ రెచ్చిపోతుందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వ అక్రమ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. కుట్ర రాజకీయాలు చేస్తూ.. విరూపాక్షిని అరెస్ట్ చేయించారని.. చంద్రబాబు అధికార దుర్వినియోగం చేస్తున్నారంటూ నిలదీశారు. "అధికార దుర్వినియోగం ఏస్థాయిలో ఉందో విరూపాక్షి అక్రమ అరెస్టే ఉదాహరణ. ఏపీలో బాధితులే నిందితులవుతున్నారు. దాడికి గురైనవారిపైనే కేసులు పెడుతున్నారు. బాధితులకు ఎవరైనా అండగా నిలబడితే వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. ఇంటిని ధ్వంసం చేసి మరీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. చంద్రబాబు డైరెక్షన్‌లో వందల మంది పోలీసులు.. దొంగల మాదిరి విరూపాక్షి ఇంటి కిటికీలను ధ్వంసం చేశారు. తలుపులు పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై 3 కేసులు పెట్టారు. ఒక కేసులో 34 మందిని ఇరికించారు. రెండో కేసులో మరో 14 మందిని చేర్చారు. మూడో కేసులో మరో 12 మందిని ఇరికించారు. మొత్తం 38 మందిని జైలుకు పంపారు. కార్యకర్త గిరిని తన కారులో ఎక్కించుకుని వెళ్తుండగా.. దారిలో ఎమ్మెల్యే విరూపాక్షిపై దాడి చేశారు. ఎమ్మెల్యే తమ్ముడు శ్రీరాములు చేయిని విరగగొట్టారు. తప్పును కప్పిపుచ్చేందుకు టీడీపీ కార్యకర్త తన భార్య దుస్తులను తానే చింపాడు. పైగా ఆమెతో తప్పుడు మాటలు చెప్పించారు ఎమ్మెల్యే అనుచరులు చింపారని ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. భర్తే భార్య బట్టలు చింపుతున్న వీడియో బయటకొచ్చింది. బాబు కుట్ర రాజకీయాలు చూసి రాష్ట్రం షాక్‌కు గురైంది. కారును ధ్వంసం చేశారని ఎమ్మెల్యేపై మూడో కేసు పెట్టారు. వాళ్లే కారును ధ్వంసం చేసి.. ఎమ్మెల్యేపై మూడో కేసు పెట్టారు. పీఎస్‌కు వెళ్లి గిరి, శ్రీరాములు చూపించి ఫిర్యాదు చేశారు. కనీసం పోలీసులు ఫిర్యాదు కూడా తీసుకోలేదు" అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అమరావతి రైతులది త్యాగం మాత్రమే కాదు..
## భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో సువర్ణాధ్యాయం ఆవిష్కృతమైంది. రాజధాని రవాణా వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్డు రెండో దశతో పాటు, విజయవాడ-మంగళగిరి హైవేను అనుసంధానిస్తూ బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మించిన నూతన స్టీల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రారంభించారు. ఉండవల్లి వద్ద ప్రత్యేక శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం, అనంతరం స్వయంగా కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలు, రహదారి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులు, స్థానికులను ఉద్దేశించి ఆయన అత్యంత భావోద్వేగంగా ప్రసంగించారు. రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములిచ్చిన అన్నదాతలు చేసింది కేవలం భూత్యాగం మాత్రమే కాదని, రాబోయే తరాలకు, ప్రపంచానికే ఆలోచింపజేసే ఒక గొప్ప స్ఫూర్తినిచ్చారని సీఎం చంద్రబాబు కొనియాడారు. రాజధాని నిర్మాణంలో రైతులను నేరుగా భాగస్వాములను చేయాలనే మహోన్నత ఆలోచనతోనే తాము ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వంపై ఉంచిన నమ్మకంతో నోటిఫికేషన్ ఇచ్చిన కేవలం 58 రోజుల్లోనే 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 33 వేల ఎకరాల భూమిని ఇచ్చారని, ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి ఉదారత చూడలేమని చెబుతూ అమరావతి రైతాంగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను స్మరించుకుంటూ, నాడు మనకు రాజధాని ఎక్కడ నిర్మించాలో, ఎటు వెళ్లాలో తెలియని గందరగోళం నెలకొందని తెలిపారు. శివరామకృష్ణన్ కమిటీ నివేదికలు, మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న అమరావతిని రాజధానిగా ఎంపిక చేశామని చెప్పారు. నాడు ఏమీ లేని శూన్యం నుంచి నేడు ప్రపంచం గర్వించే రీతిలో స్వయంగా రాజధానిని నిర్మించుకునే స్థాయికి చేరుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ అభివృద్ధిని ప్రస్తావిస్తూ... నాడు ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, హైటెక్ సిటీ నిర్మిస్తుంటే చాలామంది హేళనగా మాట్లాడి ఎగతాళి చేశారని సీఎం గుర్తుచేశారు. కానీ నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందంటే ఒక నాయకుడిగా తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. నాడు చేసిన అభివృద్ధి వల్ల అక్కడ 42 శాతం మంది ప్రజలు బాగుపడ్డారని, మిగిలిన 58 శాతం ఉన్న మన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడా ఒక సమర్థవంతమైన, ప్రపంచస్థాయి రాజధాని కావాలనే దృఢ సంకల్పంతోనే అమరావతికి శ్రీకారం చుట్టానని స్పష్టం చేశారు. సైబరాబాద్ నిర్మాణం కోసం తాను అమెరికా వెళ్తే, అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరం కావాలని తొలిసారి సింగపూర్ వెళ్లానని చెప్పారు. ఈ నగరంలో కేబుళ్లు ఏవీ పైన కనిపించవని, పూర్తి పర్యావరణహితంగా ప్రపంచంలోనే నంబర్ వన్ గ్రీన్ సిటీగా అమరావతి నిలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో అమరావతిని కేవలం 'గ్రాఫిక్స్' అని విమర్శించిన వారు ఇప్పుడు ప్రత్యక్షంగా వచ్చి చూస్తే ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి ఏంటో కళ్లకు కట్టినట్లు తెలుస్తుందని సూచించారు.

RNI NO: TGTEL/26/A0383
డైనమిక్ జనం వాయిస్
తెలుగు దినపత్రిక
DYNAMIC JANAMVOICE WWW.JANAMVOICE.COM



## మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కం అశోక్



జనం వాయిస్ మహాదేవపూర్ ఆగస్టు 13: మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులు కట్కం అశోక్ నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కట్కం అశోక్‌కు మండల అధ్యక్ష పదవి దక్కడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేసేందుకు కృషి చేస్తానని అశోక్ పేర్కొన్నట్లు సమాచారం. నూతన మండల అధ్యక్షుడిగా నియమితులైన కట్కం అశోక్‌కు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## మరిపెడలో ఆందోళన చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు

### మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కారుకు తప్పిన ప్రమాదం



మరిపెడ,ఆగస్టు 13(జనం వాయిస్): మరిపెడ మండలం అబ్బాయిపాలెం శివారులో గురువారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది.రైస్‌మిల్లు వద్దకు వెళ్లే ప్రధాన రహదారిపై మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది.ప్రత్యక్ష సాక్షుల వివరాల మేరకు..ముందు వెళ్తున్న ఒక బైక్ సడన్‌గా రోడ్డు మధ్యలో యూ-టర్న్ తీసుకుంది.అదే సమయంలో రోడ్డుపై ఎదురుగా కూలీలు నడుచుకుంటూ రావడంతో, ప్రమాదాన్ని నివారించేందుకు డ్రైవర్ కారు వేగాన్ని ఒక్కసారిగా తగ్గించారు.గమనించని వెనుక కారు డ్రైవర్ వెనుక నుంచి అతివేగంగా ముందుకు దూసుకొచ్చిన మరో కారు,ముందు నెమ్మదించిన ఎమ్మెల్యే వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.ఢీకొట్టిన ధాటికి కారు వెనుక భాగం పూర్తిగా దెబ్బతింది.ఈ ఘటనలో మాజీ ఎమ్మెల్యేతో పాటు కారులో ఉన్న వారెవరికీ గాయాలు కాలేదు.ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు మరియు పార్టీ కార్యకర్తలు ఊరట పొందారు.ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ క్షేమంగా ఉన్నారని ఆయన సన్నిహితులు వెల్లడించారు...

### ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి

## మరిపెడలో ఆందోళన

### 29 డిమాండ్లతో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత.

### పీఆర్సీ అమలు,సీపీఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల డిమాండ్




మరిపెడ,ఆగష్టు 13(జనం వాయిస్): ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మరిపెడ శాఖ ఆధ్వర్యంలో గురువారం దశలవారీ ఆందోళన చేపట్టారు.ఇందులో భాగంగా మరిపెడ మండల నాయబ్ తహసిల్దార్ డి.మాల్యాకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని,వాటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ముఖ్యంగా కొత్త పీఆర్సీని వెంటనే అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేయాలని,సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలను కుదించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.మోడల్ స్కూల్స్,ఎయిడెడ్ స్కూల్స్,గురుకులాల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని,గురుకుల పాఠశాలల టైం టేబుల్‌ను శాస్త్రీయంగా సవరించి విద్యార్థులకు,ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పులు చేయాలని,విద్యారంగంలో స్వచ్ఛంద సంస్థల జోక్యాన్ని నివారించాలని కోరారు. మొత్తం 29 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్‌కు అందజేసి,డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ తరపున టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్దనాచారి,యూటీఎఫ్ మండల బాధ్యులు ప్రభాకర్ రావు,గోవర్ధన్,నెహ్రూ,దేవులా మంగు,కళ్యాణి,సోమ్లా మురళీకృష్ణ,లాల్ చంద్,టీపీటీఎఫ్ మండల బాధ్యులు హఫీజర్,పవన్,రవి,రవీంద్ర కుమార్,మంజు భార్గవి తదితరులు పాల్గొన్నారు...

## బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో మరిపెడలో ఉచిత వైద్య శిబిరాలు




### 280 మందికి వైద్య పరీక్షలు.

### ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి.

### వర్షాకాల వ్యాధులపై అవగాహన.

### మరిపెడలో ఉచిత మెడికల్ క్యాంప్.

### వైద్యాధికారి గుగులోత్ రవి.

మరిపెడ,ఆగష్టు 13 (జనం వాయిస్): ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి సూచించారు. బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో గురువారం మరిపెడ మండలంలోని గాలివారిగూడెం,ఎల్లంపేట గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు.ఈ శిబిరాలకు డాక్టర్ గుగులోతు రవితో పాటు గాలివారిగూడెం సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి,ఎల్లంపేట సర్పంచ్ గండి రాధమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు సతీష్,అమిత హాజరయ్యారు. వైద్యులు సుమారు 280 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్,వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఇంటి లోపల,బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పగటిపూట కుట్టే దోమల ద్వారా డెంగ్యూ వ్యాప్తి చెందుతుందని,




ఈ దోమలు స్వచ్ఛమైన నీటి నిల్వల్లో వృద్ధి చెందుతాయని వివరించారు.ఇంటి పరిసరాల్లోని కుండీలు,కూలర్లు,ఉపయోగం లేని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు.దోమల నియంత్రణతోనే వ్యాధులను అరికట్టవచ్చని,పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఆహారపు అలవాట్లు,వాతావరణ మార్పులు,కాలుష్యం కారణంగా అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు.ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.బిజీ జీవనశైలి కారణంగా చిన్న వయసులోనే బీపీ,షుగర్ వంటి వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.నిత్యం వ్యాయామం చేయడంతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవాలని,ఆరోగ్య నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీదేవి,కార్యదర్శులు మంజుల,స్వప్న,ఏఎన్ఎంలు హుస్సేన్ బి,విజయ,బాల వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర,జుజ్జూరి ఉపేంద్ర,గుగులోత్ కవిత,ఆశా వర్కర్లు జ్యోతి,మాధవి,గణిత,పార్వతి, రమాదేవి,నీల, కారోబార్ హుస్సేన్,గ్రామ పెద్దలు,గ్రూప్ లీడర్లు,మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు...

## యాచారం వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీ ఎన్నిక

### గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం

### నూతన అధ్యక్షుడు తల్లారి సత్యనారాయణ

యాచారం, ఆగస్ట్ 13 (జనం వాయిస్): యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాల వార్డు సభ్యుల సమావేశం గురువారం స్థానిక సాయి శరణం గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా 'వార్డు సభ్యుల ఫోరం' నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఫోరం అధ్యక్షునిగా తల్లారి సత్యనారాయణ ఎన్నికయ్యారు.



నూతన కార్యవర్గ వివరాలు:

అధ్యక్షుడు: తల్లారి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు: దశరథ, అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు: ప్రవీణ్, ప్రకాష్, ఉపాధ్యక్షులు: యూసఫ్, మహేష్, జగదీశ్వర్, సాయికుమార్, ప్రధాన కార్యదర్శులు: వెంకటేష్, శంకర్, విక్రమ్, జనరల్ సెక్రెటరీలు: వరలక్ష్మి, తులసి కుమార్, మహేష్, మండల కార్యదర్శులు: దంతుక జంగయ్య, శ్రావ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తల్లారి సత్యనారాయణ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వార్డు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. వార్డు సభ్యుల హక్కుల సాధనకు, గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫోరం నాయకులను వార్డ్ సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## లైఫ్‌స్టార్ ఆస్పత్రిలో అరుదైన మైలురాయి

### ఒకే సిట్టింగ్‌లో రెండు మోకాళ్ల మార్పిడి

### శస్త్రచికిత్స విజయవంతం!

### హైదరాబాద్ వెళ్లే అవసరం లేకుండా 'మాల్'లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం

### మేనేజింగ్ డైరెక్టర్ పి. వినోద్ కుమార్



యాచారం, ఆగస్ట్ 13(జనం వాయిస్ ): మండలంలోని మాల్ లైఫ్‌స్టార్ ఆస్పత్రిలో వైద్యులు అత్యంత క్లిష్టమైన, అత్యాధునిక శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఒకే సిట్టింగ్‌లో ఒకే రోగికి రెండు మోకాళ్ల మార్పిడి (టోటల్ కణీ రీప్లేసెమెంట్ ) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి గ్రామీణ ప్రాంత వైద్యంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు.?ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రమేష్ తన వైద్య బృందంతో కలిసి ఈ అరుదైన సర్జరీని నిర్వహించారు. శస్త్రచికిత్స పూర్తయిన కొద్దిసేపటికే బాధితుడిని సునాయాసంగా నడిపించి చూపించడంతో, రోగి కుటుంబ సభ్యులు మరియు బంధువులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆస్పత్రి యాజమాన్యానికి, వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



కార్పొరేట్ వైద్యం... అందుబాటు ధరల్లో:

ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పి. వినోద్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...

"పెద్ద పెద్ద శస్త్రచికిత్సల కోసం గ్రామీణ ప్రాంత ప్రజలు వేలకు వేలు ఖర్చు చేసుకుంటూ హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. నగరాల్లో లభించే అత్యాధునిక కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అత్యంత తక్కువ ఖర్చుతోనే మన మాల్‌లోని 'లైఫ్‌స్టార్ హాస్పిటల్'లో అందుబాటులోకి తీసుకువచ్చాం. పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి."?ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

### ఆలయాలకు విద్యుత్ సరఫరా చేసిన

## వార్డు సభ్యులు యాదమ్మ గణేష్



యాచారం, ఆగస్టు 13 (జనం వాయిస్ ): ఆలయాలు ఆధ్యాత్మిక చిహ్నాలు వాటి అలంకరణ కోసం విద్యుత్ దీపాలు ఎంతో అవసరం అందుకు యాచారం మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన రెండో వార్డ్ సభ్యురాలు హనుమండ్ల యాదమ్మ గణేష్ విద్యుత్ సరఫరా చేసి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలోని పోచమ్మ పెద్దమ్మ ఆలయాలకు విద్యుత్ దీపాల కొరత ఉండడంతో అది గమనించిన రెండో వార్డు సభ్యులు విద్యుత్తు కోసం అధికారుల సంప్రదించి 50 వేల రూపాయల ఖర్చు చేసి స్తంభాలు వైర్లు కిలోమీటర్ మేర ఏర్పాటు చేశారు. తాడిపర్తి గ్రామంలో గతంలో ఎన్నడు లేనివిధంగా ఈ సంవత్సరం బోనాల కార్యక్రమం నిర్వహించినట్లు తెలిసింది. అవి గమనించిన వార్డు సభ్యులు తను చేస్తున్న పనిలో భాగంగా విద్యుత్తు స్తంభాలు లైట్లు వైర్లు బిగించి కావాల్సినన్ని చోట్ల లైట్లు ఏర్పాటు చేశారు. రోజురోజుకు భక్తులకు భక్తిశ్రద్ధలు పెరిగి ఆలయాలకు ప్రత్యేక చొరవ చూపుతూ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. గ్రామంలోని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ సహకారంతో రెండో వార్డు సభ్యులు ఈ కార్యక్రమం చేపట్టారు. గతంలో రెండోవాడు సభ్యులు విద్యుత్ సమస్యలపై తను నిరంతర స్పందిస్తూ పనిచేసిన విషయాలను తెలిసిందే. భవిష్యత్తులో గ్రామంలో ప్రజాప్రతినిధిగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని వారు తెలిపారు. శ్రావణమాసం బోనాలు ప్రారంభం కావడంతో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో ఆలయాలన్నీ ముస్తాబై ఎంతో ఆకట్టుకో బోతున్నాయి.

### విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో

## ఘనంగా ఓరియెంటేషన్ డే




ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 13,(జనం వాయిస్ ): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల మున్సిపాలిటీ లోని పటేల్ గూడ పరిధిలో గల విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఓరియెంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్టియూ ప్రొఫెసర్ డాక్టర్ శ్వేత హాజరై మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గౌరవ అతిథిగాశివ కుమార్ (ఎఫ్ టి ఎస్ పి ఎల్టిడి ఏపీ, టీజీ, యు ఎస్ ఏ )సిఈఓ



మాట్లాడుతూ.. కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు ఓరియెంటేషన్ డే కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కళాశాల చైర్మన్ కె. సుధాకర్,మాట్లాడుతూ..విద్యార్థులకు కళాశాల విద్యా విధానం, ఇంజనీరింగ్ విద్యలో అవకాశాలు, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్,సెక్రటరీ కె. లక్ష్మీనారాయణ, ట్రెజరర్ బి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్స్, పి జనార్దన్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, పి నర్సింహారెడ్డి, బి. రాములు, కోఆర్డినేటర్ రామకృష్ణ శర్మ, హెచ్ ఓ డీ లు, ప్రొఫెసర్స్,కళాశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వద్ద

## మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలు



ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (ఖీజా) ఆధ్వర్యంలో స్థానిక ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వద్ద గురువారం మత్స్య కార్మికులకు వృత్తి నైపుణ్య పరీక్షలు ఘనంగా నిర్వహించారు. నూతనంగా సంఘంలో చేరాలనుకునే 94 మంది మత్స్య కార్మికులు ఈ పరీక్షలకు హాజరై తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ ఏడీ వెంకయ్య, డిఎఫ్‌ఓ వెంకటేష్, డీఎఫ్‌ఓ కోఆపరేటివ్ అధికారి రవికుమార్ ల ప్రత్యక్ష పర్యవేక్షణలో సాగింది.

పరీక్షించిన ప్రధాన నైపుణ్యాలు:

కార్మికుల ప్రతిభను అంచనా వేసేందుకు అధికారుల సమక్షంలో పలు రకాల నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. వల విసరడం ఉ వల అల్లడం, ఈత కొట్టడం, పాండి గుంజడం, తెప్పపై నీటిలో ప్రయాణించడం, ఈ పరీక్షల్లో నూతన సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ వృత్తిపరమైన ప్రతిభను చాటుకున్నారు.



అధికారుల ప్రకటన:

"ఈ నైపుణ్య పరీక్షల్లో అన్ని విధాలా అర్హత సాధించిన సభ్యులకు మత్స్యకార సహకార సంఘంలో సభ్యత్వంతో పాటు, ప్రభుత్వం నుంచి లభించే అన్ని రకాల సంక్షేమ పథకాలు మరియు ఫలాలు అందుతాయి."

హాజరైన ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మత్స్యకార అధ్యక్షులు దూస వెంకటేష్, ఇబ్రహీంపట్నం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జెర్కొని బాలరాజ్, ఇబ్రహీంపట్నం ఎఫ్.సి.ఎస్ మాజీ అధ్యక్షులు దివిటి రాములు, రంగారెడ్డి జిల్లా మత్స్యకార మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు చెనమోని శంకర్, మాజీ అధ్యక్షులు బోళ్ల సీతయ్యలతో పాటు ముదిరాజ్, గంగపుత్ర సంఘాల నాయకులు, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత కుటుంబానికి రూ.5 లక్షల బీమా..

### సునితకు బీమా సాయం జమ.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు



జనం వాయిస్, శాయంపేట, ఆగస్టు 13: శాయంపేట మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు బాసని సాంబయ్య కొద్ది నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. చేనేత కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత బీమా పథకం కింద ఆయన కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం మంజూరై, మృతుని భార్య బాసని సునిత బ్యాంకు ఖాతాలో జమైంది. ఈ సందర్భంగా సునిత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారులకు, తెలంగాణ మినిమం వేజెస్ బోర్డు సభ్యుడు బాసని చంద్రప్రకాష్‌కు, శాయంపేట చేనేత సహకార సంఘ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొన్న జె.ఎస్.ఆర్



జనం వాయిస్.హుస్నాబాద్ ఆగస్టు 13: హుస్నాబాద్ హర్ గర్ తిరంగా కార్యక్రమాన్ని హాజరైన జెఎస్ఆర్ దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' పిలుపులో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో బీజేపీ పట్టణ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జె ఎస్ ఆర్) పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటిపై భారత జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జె.ఎస్.ఆర్ మాట్లాడుతూ మన త్రివర్ణ పతాకం భారతదేశ ఆత్మగౌరవానికి,

సార్వభౌమాధికారానికి, త్యాగానికి ప్రతీక. మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి, మన దేశభక్తిని మరియు ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలి. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత,అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని నింపడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకులు మరియు కార్యకర్తలు త్రివర్ణ పతాకాలను చేతబూని "భారత్ మాతాకీ జై" మరియు "వందేమాతరం'' నినాదాలతో పట్టణ పరిసర ప్రాంతాల్లో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.

## రాత్రి ఒకటైన బార్- రెస్టారెంట్లు బందు పెట్టరా




జనం వాయిస్.హుస్నాబాద్ ఆగస్టు 13: బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి,, పచ్చిమట్ల రవీందర్ గౌడ్. హుస్నాబాద్ మున్సిపాలిటీలో బార్ అండ్ రెస్టారెంట్లు నిబంధనలకు విరుద్ధంగా రాత్రి ఒకటైన మద్యం అమ్ముతున్న పరిస్థితులు ఉన్నాయి. హుస్నాబాద్ మండలం తో పాటు కొన్ని చుట్టుపక్కల మండల గ్రామాలలో బార్ ఉ రెస్టారెంట్ ల నుంచి నిబంధనలకు విరుద్ధంగా మద్యం సప్లై చేయడం జరుగుతుంది. కొంతమంది బార్ యజమానులు వారి సిబ్బందితో స్వయంగా బెల్టు షాపులకు సప్లై చేయడం జరుగుతుంది. బెల్ట్ షాపులకు మద్యం సప్లై చేస్తున్న బార్లను సీజ్ చేయవలసి ఉన్న ఎందుకు పట్టించుకోవట్లేదు అని బిఎస్పి పార్టీ పక్షాన అడగడం జరుగుతుంది.ఇక చికెన్ మటన్ వివిధ ఆహార పదార్థాలకు సంబంధించి కల్తీ విషయములో ఇప్పటికే సార్లు బార్ అండ్ రెస్టారెంట్ లో కేసులు నమోదు కావడం జరిగింది. అయినా నాణ్యత విషయంలో మార్పులు రాని పరిస్థితి కనబడుతుంది. కొన్ని బార్లలో ఫుల్ బాటిలలో వాటర్ కలిపి అమ్ముతున్నట్లు అదే విధంగా కొన్ని విలువైన బాటిళ్లలో చీఫ్ లిక్కర్ కలిపి అమ్ముతున్నట్లు ఆరోపణలు రావడం జరుగుతుంది. ప్రొద్దున 10 గంటలకు తీయవలసిన బార్లు కొన్ని తొమ్మిది గంటలకే ఓపెన్ చేస్తున్నారు. బెల్టు షాపుల కంటే అధ్వానంగా హుస్నాబాద్ బార్ అండ్ రెస్టారెంట్ మారాయి. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ పట్టించుకోకపోవడం చాలా దారుణమైన విషయం. మద్యం మత్తులో దొంగతనాలు, యాక్సిడెంట్లు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్న పరిస్థితి ఉన్న కఠిన చర్యలు తీసుకోవడంలో ఎక్సైజ్ శాఖ వెనుకడుగు వేయడం జరుగుతుంది. బార్ అండ్ రెస్టారెంట్ల విషయంలో చర్యలు తీసుకోకపోతే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ముందు బీఎస్పీ పార్టీ పక్షాన ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించడం జరుగుతుంది. కార్యక్రమంలో నాయకులు వేల్పుల రాజు, రాంబాబు, మారేపల్లి సుధాకర్ ఎలగందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు

డైనమిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక
RNI NO: TGTEL/26/A0383
DYNAMIC JANAMVOICE WWW.JANAMVOICE.COM



# వర్షాభావాన్ని అధిగమించేందుకు పంటల వైవిధ్యం.

నీటి లభ్యతను బట్టి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి.

జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌చంద్ర.



మరిపెడ,ఆగస్టు 13(జనం వాయిస్): వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు పంటల వైవిధ్యాన్ని పాటిస్తూ తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌చంద్ర సూచించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం మరిపెడ మండల కేంద్రంలోని మరిపెడ క్లస్టర్‌లో'మిషన్ వైవిధ్యం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌చంద్ర మాట్లాడుతూ..ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా పెసర,కంది,మినుములు వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి కొరతను అధిగమించవచ్చన్నారు.అదే సమయంలో పంట పెట్టుబడులను కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ఆయిల్‌పామ్ సాగుపై కూడా దృష్టి సారించాలని ఆయన సూచించారు.ఆయిల్‌పామ్ సాగు ద్వారా నీటి వినియోగాన్ని ఆదా చేయడంతో పాటు దీర్ఘకాలంలో అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు.నీటి వనరులు,భూమి స్వభావం,మార్కెట్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. కూరగాయల సాగుతో నిరంతర ఆదాయం పొందే అవకాశం ఉంటుందని విజయ్‌చంద్ర తెలిపారు. వివిధ రకాల కూరగాయలను దశలవారీగా సాగు చేయడం ద్వారా తరచుగా దిగుబడులు పొందుతూ రైతులు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టాలను తగ్గించుకోవడానికి పంటల వైవిధ్యమే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ డివిజన్ టెక్నికల్ ఏవో శ్రీదేవి,హార్టికల్చర్ హెచ్‌వో శాంతిప్రియ,ఏఈవోలు ఎన్.శ్రీకాంత్, పి.అన్వేష్,బి.అశోక్,డి.చరణ్,జె.ప్రవంతి,సరితతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో 3డీ మోడలింగ్‌పై వర్క్‌షాప్



మహబూబాబాద్, ఆగస్టు 13 (జనం వాయిస్) : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మహబూబాబాద్‌లో జేఎన్‌టీయూహెచ్ బిజినెస్ ఇంక్యుబేటర్, ఏఐసీటీఈ, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో 3డీ మోడలింగ్ స్కిల్స్, రియాలిటీ రీడిఫైన్డ్ అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. బలరాం నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాకేష్ భీమ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ గ్రూప్‌కు చెందిన ఏఆర్‌వీ ఆర్ అండ్ రవుల్, ఏమిక్సస్- బీడీ సంస్థ ప్రతినిధులు వర్క్‌షాప్‌లో పాల్గొని విద్యార్థులకు 3డీ మోడలింగ్, రియాలిటీ టెక్నాలజీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 3డీ మోడలింగ్ సాంకేతికతలోని ప్రాథమిక అంశాలు, దాని ఉపయోగాలు, భవిష్యత్ అవకాశాలపై శిక్షణ ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు ఆచరణాత్మకంగా నేర్చుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల తెలిపింది. వర్క్‌షాప్‌లో సీఎస్ఇ (డేటా సైన్స్), ఇసిఇ, ఈఈఈ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఇన్నోవేషన్, స్టార్టప్ ఆలోచనలు, ఆధునిక ఇంజినీరింగ్ నైపుణ్యాల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# దిశా లక్ష్యాల సాధనతోనే.. 'సురక్షిత జిల్లా'

హెచ్‌ఐవీ అనుమానితులను త్వరగా గుర్తించాలి

పాజిటివ్ నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరికీ ఆర్ట్ చికిత్స అందించాలి

ఏడాదికోసారి వైరల్ లోడ్ పరీక్షలు తప్పనిసరి : డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవి రాథోడ్



మహబూబాబాద్, ఆగస్టు 13 (జనం వాయిస్) : మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో గురువారం 'దిశా' మాస సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పనిచేస్తున్న ఐసిటిసి కౌన్సిలర్లు, ఎన్జీవోల పనితీరుపై సమావేశంలో క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ మొబిలైజేషన్ ఫర్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో భాగంగా హెచ్‌ఐవీ అనుమానితులను, బాధితులను త్వరగా గుర్తించాలని సూచించారు. హెచ్‌ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆర్ట్ (యాంటీ రెట్రో వైరల్ థెరపీ) చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆర్ట్ మందులు వినియోగిస్తున్న ప్రతి ఒక్కరికీ సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా వైరల్ లోడ్ పరీక్షలు నిర్వహించేలా ఎంజిఎం ఆసుపత్రికి పంపించాలని సూచించారు. జిల్లాకు కేటాయించిన 95-95-95 లక్ష్యాలను విజయవంతంగా సాధించినప్పుడే మహబూబాబాద్‌ను రాష్ట్రస్థాయిలో సురక్షిత జిల్లాగా నిలపగలమని ఆయన పేర్కొన్నారు.

క్షేత్రస్థాయి పనితీరుపై సమీక్ష..,

ఐసీటీసీ కేంద్రాలు, కౌన్సిలర్లు, ఎన్జీవోలు చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని సమావేశంలో సమీక్షించారు. హెచ్‌ఐవీ నియంత్రణ, అవగాహన, పరీక్షలు, చికిత్సకు అనుసంధానం వంటి అంశాల్లో మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అర్జున్, దిశా సిబ్బంది, డిస్ట్రిక్ట్ సహాయోగి, ఐసిటిసి కౌన్సిలర్లు, వివిధ ఎన్జీవోల సిబ్బంది, కరుణామయిత్రి పాజిటివ్ పీపుల్ నెట్‌వర్క్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాలు పూర్తి

## 16 మంది అభ్యర్థులకు శాఖల కేటాయింపు

మహబూబాబాద్, ఆగస్టు 13 (జనం వాయిస్) : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ వేగవంతం చేసి పూర్తి చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో అర్హులైన 16 మంది అభ్యర్థులకు శాఖల కేటాయింపు కోసం కౌన్సెలింగ్ నిర్వహించి నియామక ప్రక్రియను పూర్తి చేశారు. విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకునేందుకు ఉద్దేశించిన కారుణ్య నియామకాల ప్రక్రియను పారదర్శకంగా, సకాలంలో పూర్తి చేయడంతో అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహా శబరీష్ మాట్లాడుతూ, కష్టసమయంలో ఉన్న ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. నియమితులైన అభ్యర్థులు తమ విధులను పూర్తి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించి ప్రభుత్వానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రోస్టర్ పాయింట్ల ప్రకారం రెవెన్యూ విభాగంలో 5 మంది జూనియర్ అసిస్టెంట్లు, 6 మంది అటెండర్లతో పాటు ఇతర విభాగాల్లో జూనియర్ అసిస్టెంట్, అటెండర్ కేడర్లకు సంబంధించి మరో 5 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి శాఖలను కేటాయించినట్లు తెలిపారు. సమయం వృథా కాకుండా పారదర్శక విధానంలో నియామక ప్రక్రియను పూర్తి చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు అభ్యర్థులు ఉద్యోగార్థులు, మొరా మమత, వజ్జ రజిత, ఇస్లావత్ శ్వేత, ధనసరి రమణ తదితర 16 మంది అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, రెవెన్యూ అధికారి నాగలక్ష్మి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పరిశోధనలో రాణిస్తున్న డాక్టర్ సుమతి పోలెబోయిన

ఐకానిక్ ఉమెన్ సైంటిస్ట్ అవార్డు సాధించిన ప్రతిభావంతురాలు






జనం వాయిస్ మంగపేట ఆగస్టు 13: బిలాస్‌పూర్ ఫార్మసీ, ఫార్మకాలజీ అండ్ టాక్సికాలజీ రంగాల్లో విశేష పరిశోధనలు చేస్తున్న డాక్టర్ సుమతి పోలెబోయిన శాస్త్రీయ రంగంలో తనదైన గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ గురు ఘాసీదాస్ విశ్వవి ద్యాలయం (కేంద్ర విశ్వవిద్యాలయం) ఫార్మసీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. ఎనిమిదేళ్లకు పైగా పరిశోధనా అనుభవం, ఐదేళ్ల బోధనా అనుభవంతో డాక్టర్ సుమతి మోహన్ ప్రయోగాత్మక ఫార్మకాలజీ అండ్ టాక్సికాలజీ, నానోఫార్మాస్యూటికల్స్, ప్రీక్లినికల్ వ్యాధి నమూనాలపై విస్తృతంగా పరిశోధనలు చేస్తున్నారు. నైపర్-గువాహటి నుంచి ఫార్మకాలజీ అండ్ టాక్సికాలజీలో ఎం.ఎస్. (ఫార్మ్) పూర్తి చేసిన ఆమె, నైపర్-ఎస్.ఏ.ఎస్. నగర్ నుంచి ఫార్మకాలజీ అండ్ టాక్సికాలజీలో పీహెచ్‌డీ పొందారు. ఆమె పరిశోధనల్లో నానోఫార్మకాలజీ, నానోమెడిసిన్, మధుమేహ సంబంధిత సమస్యలు, ఆస్టియోపోరోసిస్, ఎముకల ఆరోగ్యం, న్యూరోఫార్మకాలజీ, గట్ మైక్రోబయోమ్, గట్--బ్రెయిన్ సంబంధాలు, ప్రీక్లినికల్ డ్రగ్ మూల్యాంకనం వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయి. సెలీనియం, గోల్డ్ నానోపార్టికల్స్ ద్వారా మధుమేహం, అండాశయ తొలగింపు కారణంగా ఏర్పడే ఆస్టియోపోరోసిస్‌పై ఆమె చేసిన పరిశోధనలు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

మూడు భారతీయ పేటెంట్లకు సహకారం

పరిశోధనతో పాటు నూతన ఆవిష్కరణలపై కూడా డాక్టర్ సుమతి దృష్టి సారించారు. మల్టీ-గేటెడ్ రోడెంట్ బిహేవియరల్ టెస్టింగ్ ల్యాబొరేటరీ అపరాటస్, లీడ్ కారణంగా గట్ మైక్రోబయోమ్‌లో ఏర్పడే మార్పుల అంచనా, లేయర్డ్ బ్లడ్--బ్రెయిన్ బ్యారియర్ స్క్రీనింగ్ ల్యాబొరేటరీ అపరాటస్ వంటి అంశాలకు సంబంధించిన మూడు భారతీయ పేటెంట్లలో ఆమె భాగస్వామ్యం ఉంది.

ప్రతిష్ఠాత్మక అవార్డులు, ఫెలోషిప్‌లు

డాక్టర్ సుమతి ప్రతిభకు పలు జాతీయ స్థాయి గుర్తింపులు లభించాయి. 2023లో ఐజీఎన్‌టీయూ, మధ్యప్రదేశ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నానోఫార్మాస్యూటికల్స్ ఆన్ న్యూరోలాజికల్ డిజార్డర్స్‌లో బెస్ట్ ఓరల్ ప్రెజెంటేషన్ అవార్డు అందుకున్నారు. సీఎస్ఐఆర్--ఎస్ఆర్ఎఫ్ (నెట్ ) పరిశోధనా ఫెలోషిప్‌తో పాటు సి ఎస్ఐఆర్-నెట్ జె ఆర్ ఎఫ్,సిఎస్ఐఆర్-నెట్ లెక్చరర్‌షిప్,గేట్,నైపర్, జీ-ప్యాట్ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షల్లోనూ ఆమె అర్హత సాధించారు.పరిశోధనా వ్యాసాలతో పాటు పలు శాస్త్రీయ పుస్తక అధ్యాయాలకు ఆమె సహకరించారు. గట్ మైక్రోబయోటా, గట్--బ్రెయిన్ న్యూరోఎండోక్రైన్ మార్గాలు, మైక్రోబయోమ్ డైస్బయోసిస్ తదితర అంశాలపై ఆమె రచనలు చేశారు. 2023లో 'కాన్సెప్ట్స్ ఆఫ్ క్లినికల్ రీసెర్చ్ అండ్ ఫార్మాకోవిజిలెన్స్, 2026 లో ఎక్స్పెరిమెంటల్ ఫార్మకాలజీ ప్రాక్టికల్ హ్యాండ్ బుక్ అనే పుస్తకాలను కూడా ఆమె రచించారు అలాగే ఫ్రాంటియర్స్ ఇంటర్నేషనల్ జర్నల్స్ కి రివ్యూవర్ గా సేవలు అందిస్తున్నారు.ఫార్మకాలజీ, టాక్సికాలజీ, నానోమెడిసిన్, బయోమెడికల్ పరిశోధనల్లో విశేష కృషి,పేటెంట్ ఆవిష్కరణలు,శాస్త్రీయ ప్రచురణలు,ఫెలో షిప్‌లు,అవార్డులు, బోధనా అనుభవం కలిగిన డాక్టర్ సుమతి పోలెబోయిన సైన్స్ అండ్ రీసెర్చ్ రంగంలో ఆమె సాధించిన అసాధారణ విజయాలకు గాను సైంటిఫిక్ లారెన్స్ కమిటీ ఐకానిక్ ఉమెన్ సైంటిస్ట్ అవార్డు అనే ఈ అత్యున్నత అంతర్జాతీయ పురస్కారాన్ని అందజేసింది. ప్రస్తుతం ఆమె నేతృత్వంలో పి.హెచ్‌డి విద్యార్థులు పలువురు ఎం.ఫార్మ్ విద్యార్థులు పరిశోధనలు సాగిస్తున్నారు ఐకానిక్ ఉమెన్ సైంటిస్ట్ అవార్డు గ్రహీత డాక్టర్ సుమతి పోలెబోయిన మాట్లాడుతూ నా చదువుకు నా ఈ విజయానికి మూల స్తంభం నా భర్త కొమరం మోహన్ రావు ఆయన సహకారం లేకపోతే నేను ఈ స్థాయిలో ఉండేదాన్ని కాదు ఈ అవార్డును నా భర్తకు అంకితం ఇస్తున్నాను అని భావోద్వేగానికి లోనయ్యారు. మారుమూల ములుగు జిల్లా ఆదివాసి గిరిజన ప్రాంతం నుండి వచ్చిన మహిళా ప్రొఫెసర్ కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల రమణక్కపేట గ్రామస్తులు ములుగు జిల్లా ప్రజలు మరియు సెంట్రల్ యూనివర్సిటీ వైస్ - చాన్సలర్, తోటి అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# గురుకులాల్లో పార్ట్‌టైమ్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మహిళా, జనరల్ విభాగాల్లో 20 ఖాళీలు.. డెమో మార్కుల ఆధారంగానే ఎంపిక

ఆగస్టు 14 నుంచి 22 వరకు దరఖాస్తులు.. 25న డెమో పరీక్ష




మహబూబాబాద్, ఆగస్టు 13 (జనం వాయిస్) : మహబూబాబాద్ రీజియన్ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026--27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక పార్ట్‌టైమ్ బోధన సిబ్బంది నియామకానికి అర్హులైన గిరిజన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వత్సల్ తోప్పో ప్రాంతీయ సమన్వయ అధికారి బి.ఎ.ఎల్. నారాయణ నాయక్ తెలిపారు.

20 పోస్టులు.. విభాగాల వారీగా..,

మహిళల విభాగంలో మొత్తం 13 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో టీజీటీ విభాగంలో గణితం--2, ఫిజిక్స్--1, బయోసైన్స్--1, సోషల్--2; పీజీటీ లో ఇంగ్లీష్--2, ఫిజిక్స్--2; జెఎల్ లో కెమిస్ట్రీ--1, సివిక్స్--1; డీఎల్ లో కంప్యూటర్ సైన్స్--1 పోస్టులు ఉన్నాయి. జనరల్ విభాగంలో 7 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టీజీటీ లో గణితం--1, ఫిజికల్ సైన్స్--1; పీజీటీ లో బయోసైన్స్--1; జెఎల్ లో గణితం--1, కామర్స్--1, ఆర్ట్, క్రాఫ్ట్--1, పీడీ--1 పోస్టులు ఉన్నాయి.

22 వరకు దరఖాస్తుల స్వీకరణ..,

అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో ఆగస్టు 14 ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 22 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులను కార్యాలయ పని దినాల్లో ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం (గురుకులం), ఆర్డీసీ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, మహబూబాబాద్లో సమర్పించాలి.

డెమోలో ప్రతిభే ప్రామాణికం..,

అభ్యర్థుల ఎంపిక డెమోలో సాధించిన మార్కుల ఆధారంగానే ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. డెమో ఆగస్టు 25, మంగళవారం ఉదయం 10 గంటలకు టిజీ టిడబ్ల్యూయుఆర్జెసి (బాయ్స్), మహబూబాబాద్, ఓల్డ్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా, ఇందిరా నగర్ కాలనీలో నిర్వహించనున్నారు. మహిళా విద్యాలయాల్లోని పోస్టులకు మహిళా అభ్యర్థులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఖాళీలపై అధికారులకు పూర్తి అధికారం..,

పోస్టుల సంఖ్యను పెంచడం, తగ్గించడం లేదా నియామక ప్రక్రియకు సంబంధించిన ప్రకటనను పూర్తిగా రద్దు చేసే అధికారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7382931512, 7901099787 సంప్రదించాలని కోరారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ










జనం వాయిస్.హుస్నాబాద్ ఆగస్టు 13: హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో భారతీయ జనతా అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి జాతీయ జెండా చేతపట్టుకొని తిరంగా యాత్ర ర్యాలీ మున్సిపల్ ఆఫీస్ నుండి మల్లెచెట్టు చౌరస్తా వరకు దేశభక్తి గీతాలతో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలనే సందేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి పిలుపుమేరకు అసెంబ్లీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు ర్యాలీ అనంతరం మల్లెచెట్టు చౌరస్తాలో విద్యార్థిని, విద్యార్థులతో భారీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించి, జనగణమనతో కార్యక్రమాన్ని ముగించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో జాతీయభావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర, జిల్లా నాయకులు పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశం ముందు.. పార్టీ తర్వాత అనే భావనతో దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా మన గౌరవానికి ప్రతీక.. భారతీయులందరి ఐక్యతకు చిహ్నం. తిరంగా ద్వారా ప్రతి ఇంటిలో దేశభక్తి జ్యోతి వెలగాలి అని నాయకులు సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, తిరంగా యాత్ర జిల్లా కొకన్వీనర్ లక్కిరెడ్డి తిరుమల, బిజెపి అసెంబ్లీ దూూ1 కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, సిద్దిపేట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృధ్విరాజ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నునవాత్ మోహన్ నాయక్, రాష్ట్ర నాయకురాలు తోట స్వరూప, హుస్నాబాద్ పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, కోహెడ, బిందెవరపల్లి, సైదాపూర్ బిజెపి మండలాల అధ్యక్షులు జాలిగం రమేష్, శ్రీరామోజు శ్రీనివాస్, దంచానాల శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ-మండల-కోహెడ-అక్కనపేట-చిగురుమామిడి-సైదాపూర్-బిందెవరపల్లి-ఎల్కతుర్తి మండలాల బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మండల ఉపాధ్యక్షులు జిల్లాలో వివిధ బాధ్యతల్లో ఉన్న పార్టీ శ్రేణులు జనగామ వేణుగోపాల్ రావు, తోట సమ్మయ్య, కర్ణకంటి నరేష్, మడక రవి, ముద్దార్తి మహేందర్, పొన్నం శ్రీనివాస్, వెంకటేష్, కుమార్,పెర్యాల సాగర్ రావు, గుగ్గిళ్ల శ్రీనివాస్, దానవేని రమేష్, రైనా నాయక్, పార్టీ ప్రజాప్రతినిధులు హుస్నాబాద్ పట్టణ బిజెపి నాయకులు తగురం లక్ష్మణ్, రాయికంటి చందు, భుశంకర చారి, సాయి, రాజేంద్రప్రసాద్, కయిత అరుణ్ రెడ్డి, రాజు,తిరుపతి,అంబీర్ కవిత, మనెమ్మ, శారదా,చిన్మయి, తదితరులు హాజరయ్యారు



# ఆర్థిక ఇబ్బందుల నుంచి ఊరట..

## సబార్డినేట్‌గా సైదమ్మకు నియామకం



మహబూబాబాద్, ఆగస్టు 13 (జనం వాయిస్) : రెవెన్యూ విభాగంలో కార్యాలయ సబార్డినేట్‌గా జి. సైదమ్మ నియామకం కావడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తనకు ఈ ఉద్యోగ నియామకం ఎంతో ఊరటనిచ్చిందని తెలిపారు. తన పరిస్థితిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, తనపై ప్రత్యేక దృష్టి సారించి నియామక ప్రక్రియను పూర్తి చేసిన జిల్లా కలెక్టర్‌కు, అలాగే తెలంగాణ ప్రభుత్వానికి సైదమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగం లభించడంతో ఇకపై కుటుంబాన్ని మరింత ధైర్యంగా పోషించుకునే అవకాశం కలిగిందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారం, జిల్లా యంత్రాంగం చొరవ తన జీవితంలో కొత్త ఆశలు నింపిందని సైదమ్మ సంతోషం వ్యక్తం చేశారు.

# పుస్కూరి ప్రమీలమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి..




ఆగస్టు 13 జన వాయిస్ పాలకుర్తి : పాలకుర్తి మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు తల్లి పుస్కూరి ప్రమీలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వెంట బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,పాలకుర్తి,దేవరుప్పుల, కొడకండ్ల మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్,తీగల దయాకర్ గౌడ్, పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న, కారు పోతుల వేణు పోసాల వెంకన్న మహేందర్ నాయక్ దస్తగిరి మామిళ్ళ శోభన్ బాబు దాసరి మధు ఆయా మండలాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు

దైనమిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక
RNI NO: TGTEL/26/A0383
DYNAMIC JANAMVOICE WWW.JANAMVOICE.COM

# సామాన్యుల ట్రాక్టర్లే టార్గెట్..?

## పట్టుకుంటారు.. కేసులు పెడతారు.. మరికొన్నింటిని వదిలేస్తారా?

## రెవెన్యూ అధికారుల తీరుపై చిన్నగూడూరు మండలంలో ఆరోపణలు



చిన్నగూడూరు, ఆగస్టు 13 (జనం వాయిస్) : మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఆకేరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల వ్యవహారం రెవెన్యూ అధికారుల తీరుపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఇందిరమ్మ ఇళ్లతో పాటు వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఇసుక తరలిస్తున్న సామాన్యుల ట్రాక్టర్లపై నిబంధనల పేరుతో చర్యలు తీసుకుంటున్న అధికారులు.. పలుకుబడి ఉన్నవిగా ప్రచారం జరుగుతున్న కొన్ని ట్రాక్టర్ల విషయంలో మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి.

### రెండు ట్రాక్టర్లు పట్టుకున్న అధికారులు

గురువారం ఆకేరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అదే సమయంలో మరో రెండు ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్నప్పటికీ, అవి గ్రామానికి చేరుకున్న తర్వాత ఇసుక అన్‌లోడ్ చేసి తప్పించుకున్నాయని తహసీల్దార్ వెల్లడించినట్లు తెలిసింది.

### 'మా నుంచి తప్పించుకుని వెళ్లిపోయారు'

పట్టుకున్న ట్రాక్టర్లు ఎలా తప్పించుకున్నాయనే విషయంపై తహసీల్దార్‌ను వివరణ కోరగా.. అధికారులు పట్టుకున్నప్పటికీ తమ నుంచి తప్పించుకుని వెళ్లి ఇసుకను అన్‌లోడ్ చేసుకున్నారని, తాము ఏమీ చేయలేమని చెప్పినట్లు సమాచారం. దీంతో అధికారులు పట్టుకున్న వాహనాలు వారి పర్యవేక్షణలోనే ఎలా తప్పించుకున్నాయనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

### రూ.5 వేల డిమాండ్‌పై ఆడియోల కలకలం

మరోవైపు ట్రాక్టర్ విడుదల ఆర్డర్లు, ఇతర ఫైళ్ల కోసం కార్యాలయానికి వచ్చే సామాన్యుల నుంచి 'ఆఫీస్ ఖర్చుల' పేరుతో రూ.5 వేలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. డబ్బులు చెల్లిస్తేనే ట్రాక్టర్ విడుదల చేస్తామని, లేకుంటే రిలీజ్ ఆర్డర్ ఆలస్యం అవుతుందని చెబుతున్నట్లుగా ఉన్న ఆడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని బాధితులు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా.. 'అలా చేయడు.. విషయం మాట్లాడతాను' అని చెప్పడం మినహా ఎలాంటి శాఖాపరమైన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.

### సామాన్యులకే నిబంధనలు.. పలుకుబడి ఉన్నవారికి మినహాయింపులా?

ట్రాక్టర్ల వ్యవహారంపై ప్రశ్నించేందుకు వెళ్లిన కొందరితో అధికారులు దురుసుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. సామాన్యుల ట్రాక్టర్లపై కఠినంగా వ్యవహరిస్తూ, పలుకుబడి ఉన్నవిగా ప్రచారం జరుగుతున్న వాహనాల విషయంలో భిన్నంగా వ్యవహరించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### ఉన్నతాధికారులు విచారణ జరపాలి

రెవెన్యూ కార్యాలయ వ్యవహారశైలిపై వస్తున్న ఆరోపణలన్నింటిపైనా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిగ్గుతేల్చాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇసుక తరలింపులో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ వసూళ్ల ఆరోపణలు నిజమైతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విషయంపై తహసీల్దార్ ని వివరణ కోరగా కొందరు టాక్టర్లు ఇసుక ఆన్లోడ్ చేసి తప్పించుకున్నారు. రెండు టాక్టర్లు పట్టుకున్నామని తెలిపారు.

# మాదాపురంలో కాంగ్రెస్‌కు కొత్త సారథి కొంగరి గిరిబాబు ఏకగ్రీవం



ఆగస్టు 13 జనం వాయిస్ పాలకుర్తి : దేవరుప్పుల మండలం: మాదాపురం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా కొంగరి గిరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు కమిటీని ఏర్పాటు చేశారు. నాయకులు, కార్యకర్తలు గిరిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పుల సురేష్ బాబు, తోటకూరి పాండు కృష్ణ, ధర్మారెడ్డి, ఇనుముల నాగరాజు, రెడ్డి రాజుల రమేష్, తోటకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ స్వర్ణకారుల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు



ఆగస్టు 13 జనం వాయిస్ పాలకుర్తి: పాలకుర్తి మండల కేంద్రంలో శ్రావణమాస బోనాల సందర్భంగా పోచమ్మ తల్లి దేవాలయంలో ఈరోజు పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపాద ఉప్పలా చారి,పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ముత్తోజు రాజు,కార్యదర్శి కడార్ల భాను చందర్,నంగునూరి సత్యం,మారోజు బిక్షపతి,శ్రీపాద శ్రీరాములు,పెంధోట రవీంద్రాచారి,రామగిరి నాగరాజు, శ్రీపాద సోమేశ్వర చారి,మారోజు ఉదయ్,పానుగంటి శివతేజ పాల్గొన్నారు.

# చిన్నమడుర్ లో పడావు పడిన పంట పొలాలు.

**గోపి చెరువు కింద ఉన్న 300 ఎకరాలు సాగు నీరు లేక వరి పంట పెట్టని రైతులు.**

**పంట వెయ్యకుండా పక్కన పెట్టిన పొలాలను చూసి ఆవేదన చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**దేవాదుల రిజర్వాయర్ నుండి నీళ్లు విడుదల చెయ్యక వరి నాట్లు వెయ్యలేదని రైతుల వివరణ.**



ఆగస్టు 13 జనం వాయిస్ పాలకుర్తి : జనగామ జిల్లా: దేవరుప్పుల మండలం పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిన్నమాడుర్ నుండి రాంబోజీ గూడెం వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యలో రోడ్డు పక్కన గోపి చెరువు ఆయకట్టు కింద గల 300 ఎకరాల సాగు పొలాలు చెరువులో నీళ్లు లేక వానాకాలం పంటలు వెయ్యక పూర్తిగా పడావు పడ్డాయని రైతులు ఎర్రబెల్లితో వాపోయారు. గత పది సంవత్సరాలుగా నాట్లు వెయ్యకుండా ఉన్నది ఈ సంవత్సరంలోనే అని అన్నారు. మాకు వ్యవసాయం తప్ప ఇంకో ఆధారం లేదని ఎలాగైనా నవాబుపేట రిజర్వాయర్ నుండి నీళ్లు విడుదల చేయించి రైతులకు సహాయం అందించాలని ఎర్రబెల్లి ని కోరారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ఎండిపోయిన వాగును పరిశీలించి, పంట వేయకుండా ఖాళీగా ఉన్న పంట పొలాలను పరిశీలించి తెలంగాణలో అసమర్థ కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు, గత బిఆర్ఎస్ పాలనలో ఏటా నవాబుపేట రిజర్వాయర్ నింపి అక్కడి నుండి దేవరుప్పుల మండలంలోని గ్రామాల చెరువులు, కుంటలు, వాగుల మీద చెక్ డ్యామ్ నింపేవాళ్లమని అన్నారు. ప్రస్తుతం ఈ వర్షాకాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.సాగు నీరు అందించే అవకాశం ఉన్న కూడా ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుంది. దీనివల్ల గ్రామాల్లో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఇలాగే రైతుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో పెద్దయెత్తున రైతులతో కలిసి నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు పళ్ళ సుందర్ రామ్ రెడ్డి దేవరుప్పుల మండల బిఆర్ఎస్ నాయకులు, చిన్నమదుర్, రాంబోజిగూడెం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కంబాలపల్లి పాఠశాల విద్యార్థులకు టీషర్టుల పంపిణీ




మహబూబాబాద్, ఆగస్టు 13 (జనం వాయిస్) : కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 80 మంది విద్యార్థినీ, విద్యార్థులకు టీషర్టులు, టై, బెల్టులు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గిరిజ మాట్లాడుతూ.. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీషర్టులు, టై, బెల్టులు అందజేస్తున్నారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు కూడా పంపిణీ చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేస్తున్న సేవలకు సొసైటీ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ యాకయ్య మాట్లాడుతూ.. కంబాలపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టీషర్టులు అందించిన రామసహాయం శ్రీధర్ రెడ్డిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యున్నతికి స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా ఉన్నత స్థానాలకు ఎదగాలన్నదే తమ సంస్థ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా సాంస్కృతిక సారధి అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ, వినోద్, పాఠశాల సిబ్బంది ఆవునూరి రవి, రాధిక, సువర్ణ, శ్రీజ, కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి భూనిర్వాసితులకు వెంటనే పరిహారం ఇవ్వాలి

## చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే, సిపిఐ సీనియర్ నేత





జనం వాయిస్.హుస్నాబాద్ ఆగస్టు.13: కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, "బద్లావ్ జరూరి హై.. మార్పు కావాలి" అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి నిర్వహించిన ప్రజా చైతన్య పాదయాత్ర గురువారం హుస్నాబాద్‌లో ముగిసింది. అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన ముగింపు సభకు సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రజల హక్కులు, పేదల బతుకులు, రైతుల సమస్యల కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని చాడ వెంకటరెడ్డి అన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి చారిత్రక నేపథ్యం ఉందని, ప్రజా పోరాటాల్లో సీపీఐ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులు, నిరుద్యోగులు, యువత సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రశ్నించే వారిపై కేసులు, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. దేశంలో మార్పు కోసం ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు పెండింగ్ పరిహారాన్ని వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపరిహారం విషయంలో న్యాయం జరగకపోతే సెప్టెంబర్ చివర్లో సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కోసం సీపీఐ పోరాడిందని, భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళవేణి శంకర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, కనుకుంట్ల శంకర్, ఫోనుగంటి కేదారి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, నేదునూరి జ్యోతి, నాయకులు గూడ పద్మ కిష్టపురం లక్ష్మణ్, బేక్కంటి సంపత్, అందే అశోక్, జనగాం రాజ్ కుమార్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# కష్టపడ్డా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పదవులు లభిస్తాయి..

## - ప్రజాసేవలో ముందుండాలి.చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి



మరిపెడ,ఆగస్టు 13(జనం వాయిస్): కాంగ్రెస్ పార్టీ గెలుపులో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత తీసుకువెళ్లడానికి ప్రతి వార్డుల నుండి అధ్యక్షులను,కమిటీని వెన్నుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మరిపెడ మున్సిపాలిటీ లోని ఎనిమిదో వార్డ్ అధ్యక్షులుగా కామసాని బుచ్చిరెడ్డి, 9వ వార్డు గంధసిరి సోమయ్య,14 వ వార్డ్ అధ్యక్షులుగా రెంటాల యాకయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పీసీసీ అబ్జర్వర్ హవీజ్ ఖాన్ కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ పానుగోతు రాంలాల్, వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు మెరుగు రాము,జాటోతు సురేష్, తిరుపతి,నీలా లచ్చిరామ్,జియో రమేష్,మాండన్ కాంతమ్మ కరణ్ సింగ్,పానుగోతు రాములు,కో ఆప్షన్ సభ్యులు గుండగాని వెంకన్న,షేక్ అజీజ్ పాషా.కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధసిరి అంబరీష,షేక్ తాజోద్దీన్,మహ్మద్ అప్సర్,షేక్ అఫ్జల్, అలువాల ఉపేందర్ ప్రజాపతి,దేవరశెట్టి లక్ష్మినారాయణ, గంధసిరి బిక్షపతి, కారంపూడి ఉపేందర్, పడిదం రాధిక గుగులోత్ లచ్చిరామ్,కరణ్ సింగ్, గుండగాని వెంకన్న,రవికాంత్,సయ్యద్ సర్వర్,పర్వీన్, యాకుబ్ జానీ,పాషా, షబ్బీర్,గ్యామా, కుమార్, కమలాకర్,అన్వేష్,నగేష్, తదితరులు ఉన్నారు.



# ఉన్నత విద్యతోనే అభివృద్ధి... సాంకేతిక నైపుణ్యాలతోనే ఉపాధి అవకాశాలు...

## యు.ఉమేష్ కుమార్ ఉపకులపతి, శాతవాహన యూనివర్సిటీ




జనం వాయిస్.హుస్నాబాద్ ఆగస్టు 13: ఉన్నత విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకుంటేనే విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్‌లో వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ట్యాలీ ఈఆర్‌పీ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఖాతాల నిర్వహణ'పై మూడు రోజుల కార్యశాల గురువారం ముగిసింది. ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ.. సాధారణ విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం డిగ్రీ పట్టా పొందితేనే ఉపాధి అవకాశాలు లభించవని, విద్యతోపాటు సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ (ఏఐ)ను వినియోగించుకోవాలని సూచించారు. పరిశోధనా రంగంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ పరిశోధన రంగం వైపు దృష్టి సారించాలని హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి భిక్షపతి మాట్లాడుతూ విద్యార్థి కేంద్రీకృత కార్యక్రమాలకు కళాశాలలో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాలను అందించేందుకు ఉచితంగా కంప్యూటర్ విజ్ఞానాన్ని అందిస్తున్నామని, హుస్నాబాద్ ప్రాంత యువతకు కూడా ఈ అవకాశాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కార్యశాల కన్వీనర్ డా. వి. చంద్రమౌళి మూడు రోజుల శిక్షణలో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను వివరించారు. కళాశాల విద్యార్థులతో పాటు ఇతర కళాశాలలకు చెందిన విద్యార్థులు కూడా ట్యాలీ ద్వారా పన్నుల నమోదు, ఆదాయ వివరాల నమోదు తదితర అంశాలపై శిక్షణ పొందినట్లు తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు ఉపకులపతి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్, రిసోర్స్ పర్సన్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేర నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి

రౌడీ, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా : సీపీ



జనం వాయిస్, మంచిర్యాల, ఆగస్టు 13: నేర నియంత్రణకు పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. గురువారం మంచిర్యాల జోన్ పరిధిలోని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన సీపీ.. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వివిధ నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని సూచించారు. స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని అమలు చేస్తూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న కేసులు, నిందితుల అరెస్టులు, పెండింగ్ కేసులు, వాటి కారణాలను ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎస్ఐ సంతోష్‌లను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సీసీటీఎన్ఎస్‌లో వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను సమీక్షించారు. అనంతరం బ్లూకోట్స్ సిబ్బంది, కోర్టు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారి విధులపై ఆరా తీశారు. ప్రజలకు కనిపించే విధంగా పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీపీ స్పష్టం చేశారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తనిఖీలో శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### హోంగార్డ్ లక్ష్మణ్ కుటుంబానికి

## తోటి సిబ్బంది ఆర్థిక సాయం

మానవత్వం చాటుకున్న హోంగార్డులు



జనం వాయిస్, మందమర్రి, ఆగస్టు 13: రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల అకాల మరణం చెందిన హోంగార్డ్ వేముల లక్ష్మణ్ కుటుంబానికి తోటి హోంగార్డులు అండగా నిలిచారు. గురువారం మందమర్రిలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన లక్ష్మణ్ 11వ రోజు కార్యక్రమానికి మంచిర్యాల జిల్లాకు చెందిన హోంగార్డులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తోటి హోంగార్డులు తమ వంతుగా సేకరించిన రూ.48 వేల ఆర్థిక సహాయాన్ని లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో సహచరుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యత అని, హోంగార్డుల ఐక్యతకు ఈ ఆర్థిక సహాయం నిదర్శనమని వారు తెలిపారు. రామగుండం కమిషనరేట్ ఆర్ఐ పెద్దయ్య, ఏఆర్ఎస్ఐ రామ్‌సింగ్ నేతృత్వంలో హోంగార్డులు సురేష్, శ్రావణ్, రాజన్న, సదానందం, తిరుపతి, లక్ష్మణ్, మహేష్‌తో పాటు జిల్లాకు చెందిన పలువురు హోంగార్డు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన



జనం వాయిస్, మంచిర్యాల, ఆగస్టు 13: మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ హైమ ఆదేశాల మేరకు షీ టీమ్ ఆధ్వర్యంలో జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళలు, బాలల భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, స్వీయ రక్షణ తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, సోషల్ మీడియా వినియోగం, సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిర్మానుష్య ప్రదేశాలకు ఒంటరిగా వెళ్లకూడదని, ముఖ్యంగా రాత్రివేళల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా షీ టీమ్ 6303923700కు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100/112, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు ప్రయాణ సమయంలో భద్రత కోసం టీ-సేఫ్ యాప్ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ జ్యోతి, ఉపాధ్యాయులు ప్రేమలత, షాహిన్, షీ టీమ్ సభ్యులు వనిత, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

### పీఆర్టీయూటీఎస్ మందమర్రి మండల

## నూతన కార్యవర్గం ఎన్నిక




జనం వాయిస్,మందమర్రి, ఆగస్టు 13: పీఆర్టీయూటీఎస్ మందమర్రి మండల సర్వసభ్య సమావేశం బుధవారం జడ్పీఎస్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి పీఆర్టీయూటీఎస్ మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కొండ జనార్ధన్ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షుడు కొట్టే శంకరన్న, ప్రధాన కార్యదర్శి బచ్చా మోహన్‌రావుతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, మండల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందమర్రి మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కొండ జనార్ధన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

నూతన కార్యవర్గం:

మండల అధ్యక్షుడిగా నిచ్చకోల మహేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శిగా పొల్లాల ప్రసన్నకుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా అంబాల శ్రీనివాస్,ఉపాధ్యక్షుడిగా బి. రామారావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఆర్. సౌజన్య, మహిళా కార్యదర్శిగా డి. రమాదేవి, మండల కార్యదర్శిగా జి. రవి, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సమావేశంలో పలువురు అభినందనలు తెలిపారు.

# కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు

.. ప్రాణభయంలో నల్లెల్ల గ్రామస్థులు!

... అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వైనం

.. 'ప్రజాపాలన'లోనైనా న్యాయం జరుగుతుందా?





కురవి, ఆగస్టు 13 (జనం వాయిస్) : మహబూబాబాద్ జిల్లా కురవి ఉమ్మడి మండల పరిధిలోని నల్లెల్ల గ్రామంలో ప్రజలు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని తీవ్ర భయాందోళనల మధ్య కాలం వెళ్లదీస్తున్నారు. గ్రామంలో కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన వీధి విద్యుత్ స్తంభాలు ప్రస్తుతం పూర్తిగా జీర్ణావస్థకు చేరుకున్నాయి. స్తంభాల అడుగు భాగాలు సిమెంట్ ఊడిపోయి, లోపలి ఇనుప చువ్వలు బయటపడి శిథిలావస్థకు చేరాయి.

గాలి వాన వస్తే గుండెల్లో రైళ్లు..

ప్రస్తుత వర్షాకాలంలో చిన్నపాటి గాలి వాన వచ్చినా ఈ స్తంభాలు ఎక్కడ విరిగి పడతాయోనని గ్రామస్థులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు. వీధుల గుండా నడిచే వృద్ధులు, ఆడుకునే పిల్లలు ఎప్పుడు ఏ స్తంభం కింద పడి ప్రమాదానికి గురవుతారోనని తల్లులు, కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం..

ఈ ప్రమాదకర పరిస్థితిపై స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్థులు అనేకమార్లు ఫిర్యాదు చేశారు. స్తంభాలు కూలిపోకముందే వాటిని మార్చాలని మొరపెట్టుకున్నా, అధికారులు మాత్రం కంటితుడుపు చర్యగా చూసి వెళ్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? అని గ్రామస్థులు నిలదీస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి..

ఇప్పటికైనా 'ప్రజాపాలన' ప్రభుత్వంలో ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని నల్లెల్ల గ్రామప్రజలు కోరుతున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాన్ని సందర్శించి, పరిశీలన జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన పాత స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను వెంటనే ఏర్పాటు చేసి, తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్ నుంచి క్లోరిన్ గ్యాస్ లీక్.. పంటలకు నష్టం..

జోగంపల్లి రైతుల ఆందోళన

పంట నష్టంపై ప్రభుత్వం స్పందించాలి

జనం వాయిస్, శాయంపేట, ఆగస్టు 13: మిషన్ భగీరథ నీటిని శుద్ధి చేసే క్రమంలో నీటిలోని హానికర సూక్ష్మజీవులను నశింపజేసేందుకు క్లోరిన్ వాడుతారు. అయితే శాయంపేట మండలం జోగంపల్లి గ్రామంలోని మిషన్ భగీరథ 8 ఎంఎల్‌డీ డబ్ల్యూటీపీ ఫిల్టర్ బెడ్ నుంచి క్లోరిన్ గ్యాస్ లీక్ కావడంతో సమీపంలోని పత్తి, వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతులు ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఈ పరిస్థితి తలెత్తిందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం ఫిల్టర్ బెడ్ ఎదుట రైతులు ధర్నా చేపట్టారు. పంటలు నష్టపోతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు.



క్లోరిన్ లీకేజీతో పంటలు దెబ్బతింటున్నాయి

ఫిల్టర్ బెడ్‌కు ఆనుకుని ఉన్న తమ పొలాల్లో క్లోరిన్ గ్యాస్ ప్రభావంతో పత్తి, వరి పంటలు దెబ్బతింటున్నాయని రైతులు చెక్క రవీందర్, భద్రయ్య, ఏదుల వీరస్వామి, స్వర్గం రాజమౌళి తెలిపారు. పత్తి చేలు, వరి ఆకులు ఎరుపు రంగులోకి మారి పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లముందే పంటలు దెబ్బతింటున్నా సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.




ఏళ్లుగా మొత్తుకుంటున్నా.. ఫలితం శూన్యం

మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్ నుంచి క్లోరిన్ గ్యాస్ లీకేజీ సమస్య కొత్తది కాదని రైతులు ఆరోపించారు. ఏళ్లుగా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తున్నా శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక సమయంలో లీకేజీ చోటుచేసుకుని తమ పంటలు దెబ్బతింటున్నాయని వాపోయారు. ప్రజలకు తాగునీరు అందించాల్సిన మిషన్ భగీరథ వ్యవస్థ కారణంగా రైతుల జీవనాధారమైన పంటలు నష్టపోవడం ఏమిటని ప్రశ్నించారు.

ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేయాలి

క్లోరిన్ గ్యాస్ లీకేజీతో నష్టపోయిన పంటలను వెంటనే వ్యవసాయ, మిషన్ భగీరథ అధికారులు సంయుక్తంగా పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని రైతులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధిత రైతులకు పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిల్టర్ బెడ్‌లో భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణను కట్టుదిట్టం చేసి భవిష్యత్‌లో గ్యాస్ లీకేజీ పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని అన్నారు. సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరించారు.



# వేదకాలం నుంచి నేటి కాలం వరకు.. విదుషీమణులు

ప్రాచీన కాలంలో, అంటే క్రీ.పూ.3000 సంవత్సరాల ముందు కాలం నుండీ కూడా మన దేశం 'స్త్రీ విద్య' ను ప్రోత్సహించి, గౌరవించింది. ఆనాటి నుండీ స్త్రీలు లౌకిక, అలౌకిక విద్యలలో పురుషులతో సమానంగా నిలుస్తున్నారు. వేదకాలంలోనే మహిళలు ఉపనయన సంస్కారాలు పొంది, వేదాధ్యయనం చేశారు. వేద మంత్రాలు దర్శించారు. తపస్వినులు, ఆధ్యాత్మికవేత్తలైన స్త్రీలను 'ఋషికలు' అంటారు. రోమశ, గార్గి వాచక్నవి, విశ్వవర, ఆత్రేయి, లోపాముద్ర, ఇంద్రాణి, మైత్రేయి, అపాల, యామి, పౌలోమి, ఘోష, ఖోన, జుహు, వాగంభ్రణి, సావిత్రి, దేవజామి, కక్షివతి, దక్షిణ ప్రజాపత్య, విశ్వావతి, పశుక్రపత్ని, దేవసూని, శాశ్వతి, అంగీరసి, శ్రీ లక్ష్మి, నోధ, శిఖతన్వరి, గౌపాయన, ఉభయభారతి, విజ్జిక, కామాక్షి వంటి స్త్రీలందరూ ఋషికలే. గృహజీవనానికి స్త్రీయే పునాది అని ఋగ్వేదం చెప్పింది. శక్తిస్వరూపిణి అయిన స్త్రీని గౌరవించి, ఆరాధించే సంస్కృతి మనది. పరబ్రహ్మలోని స్త్రీ పరమైన గుణాలు, శక్తులు కలిసి 'స్త్రీ దేవతలు' అవతరించారు. వారి గురించి తెలుసుకుందాం.

లోపాముద్ర: అగస్త్య మహర్షి భార్య లోపాముద్ర సంస్కృత, తమిళ భాషలలో నిష్ణాతురాలు. లోపాముద్ర అంటే తనలో తానే లీనమైన ఆత్మనిష్ఠాపరురాలు అని అర్థం. అగస్త్యునికి, లోపాముద్రకు మధ్య జరిగిన సంవాదం, లోపాముద్ర పాండిత్యం, గెలుపును ఋగ్వేదం ప్రశంసించింది. అగస్త్యుడు, లోపాముద్ర సాహచర్యంలో సంవాదాలలో భౌతిక, ఆధ్యాత్మిక జీవితంలోని పవిత్రతను, పూర్ణత్వాన్ని గ్రహించాడని చెబుతారు.

ఘోష: ఆమె దుర్గతమసుని మనుమరాలు. కక్షివంతుని కూతురు. దేవ వైద్యులైన అశ్వనీ కు మారులను స్తుతిస్తూ ఆ తండ్రీ కుమా రులు అనేక శ్లోకాలు రచించారు. పదవ ప్రకరణంలోని కొన్ని శ్లోకాలను తండ్రి, తాతగార్లతో సమానంగా ఘోష రచించింది. వాటిలోని ఒక శ్లోకంలో ఆమె అశ్వినులను వివాహం చేసుకోవాలనే ఆకాంక్షను వెల్లడిస్తుంది. కుష్ఠువ్యాధిచే కురూపి అయిన ఆమెను అశ్వనీ దే వతలు తమ వైద్యంతో ఆరోగ్యవంతు రాలిని, అందగత్తెను చేసి పెండ్లి చేసు కొంటారు.

ఋగ్వేద మంత్ర ద్రష్ట మైత్రేయి: గొప్ప తాత్వికురాలు, ఋషిక అయిన మైత్రేయి కూడా ఋగ్వేద మంత్రాలను దర్శించింది. ఆమె తన భర్త అయిన యాజ్ఞవల్క్యుని వ్యక్తిత్వ, ఆధ్యాత్మిక ఆలోచనలను పరిణితి చెందేలా చేయడంలో ప్రధానపాత్ర వహించింది. యాజ్ఞవల్క్యునికి



కాత్యాయని అనే రెండవ భార్య కూడా ఉంది. ధర్మశాస్త్రాలు, వేదాలు బాగా చదివి, బ్రహ్మవాదినిగా మైత్రేయి ఘనత వహిస్తే, కాత్యాయని ఒక సాధారణ ఇల్లాలిగానే ఉండింది. ప్రాపంచిక చింతనలు విడిచి, సన్యాసికి అనువైన స్వీయ నియంత్రణ, సన్యాసి ప్రతిజ్ఞా పాలన చేయదలచి యాజ్ఞవల్క్యుడు ఒకరోజు తన ప్రాపంచిక ఆస్తిపాస్తులను తన ఇద్దరు భార్యలకు పంచదలిచాడు. ప్రపంచ సంపద తనకు శాశ్వతత్వాన్ని, ముక్తిని ఇవ్వలేదని భావించి మైత్రేయి తన భర్త నుండి కేవలం ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, ముముక్షత్వానికి కావలసిన శిక్షణను కోరుకొని మరీ పొందింది.

బ్రహ్మజ్ఞాని గార్గి: వాచక్న మహర్షి కూతురు, వైదిక ప్రవక్త గార్గి. మానవ అస్తిత్వానికి, ఉనికికి, జీవితానికి మూలమేమిటి అనే అంశంపై గార్గి అనేక వేదమంత్రాలను దర్శించింది. ఎందరో వేదాంత వేత్తలను వాదంలో గెలిచిన యాజ్ఞవల్క్యునికి ఆత్మానాత్మల విచారం గురించి, బ్రహ్మ జ్ఞానం గురించి అనేక ప్రశ్నలను సంధించి గార్గి ఆయనను ముప్పుతిప్పలు పెట్టింది.

గొప్ప విజ్ఞాని ఉభయభారతి: మధ్యయుగంలో తత్వవేత్త, మీమాంస, అద్వైత దర్శనాలలో ప్రవీణుడైన మండనమిశ్రుని భార్య అయిన ఉభయభారతి ఒక గొప్ప విజ్ఞాని. శ్రీ ఆదిశంకరాచార్యులకు, మండనమిశ్రునికి మధ్య జరిగిన అద్వైత సిద్ధాంత సంబంధిత వాదోపవాదాలకు ఆమె న్యాయనిర్ణేతగా వ్యవహరించింది. పక్షపాత రహితంగా ఆ వాదనలలో తన భర్తను కాక, ఆదిశంకరులనే విజేతగా ప్రకటించిన విదుషీమణి ఆమె.

ఆళ్వార్ ఆండాళ్: ఇంకా ఆ యుగంలో 'తిరుప్పావై' అనే భక్తి గీతాలను వ్రాసిన మొదటి మహిళా ఆళ్వార్ అండాళ్. స్త్రీ స్వేచ్ఛ, వ్యక్తిత్వంపై కవితలు వ్రాసిన కర్నాటకలోని శివ భక్తురాలు అక్క మహాదేవి. రాజస్థాన్ లోని కృష్ణ భక్తురాలు, సాంఘిక దురాచారాలను ప్రతిఘటించిన కవయిత్రి మీరాబాయి, సరళ భాషలో వేదాంతపరమైన నిగూఢార్థాలు చాటిచెప్పిన తత్వవేత్త లాలాదేవి, గ్రామీణుల సాధారణ జ్ఞానాన్ని వేదాంత విజ్ఞానంతో అనుసంధిస్తూ రచనలు చేసిన తమిళ కవయిత్రి అవ్వయ్యార్, ఇంకా సక్కుబాయి, ముక్తాబాయి, మదాలస, ఈ మధ్యకాలంలో తరిగొండ వెంగమాంబ, ఆదోని లక్ష్మమ్మ, జిల్లెళ్ళమూడి అనసూయమ్మ మొదలైన యోగినులు, అంతర్బుద్ధి సిద్ధులైన మహిళలు ఎందరో ఉన్నారు.

విజ్జిక: దండి మహాకవి తన ఒక రచనలో సరస్వతీ దేవిని తెలుపు దేహరంగు ఛ్ఛాయ కలదిగా వర్ణించాడు. విజయాంబిక (విజ్జిక) అనే కవయిత్రి నలుపురంగుతో ఉండేది. ఆమె దండి అభిప్రాయాన్ని ప్రతిఘటించింది. నల్లని దేహకాంతిగల అపర సరస్వతినైన నా గురించి తెలుసుకోకుండా సరస్వతి ధవళవర్ణిని అని దండికవి ఎలా అంటాడని ఆమె ప్రశ్నించింది. స్త్రీల ఆత్మవిశ్వాసానికి విజ్జిక ఒక ప్రతీక. ఇంకా గంగాదేవి, తాళ్ళపాక తిమ్మక్క, మొల్ల వంటి కవయిత్రులు రసవత్తర కావ్యాలు వెలువరించి పురుషులతో సమానంగా నిలిచినవారే.

ఆధ్యాత్మిక వేత్త గౌతమి: బౌద్ధయుగంలో గౌతమ బుద్ధుని పెంపుడు తల్లి అయిన మహా ప్రజావతి గౌతమి ఒక ఆధ్యాత్మికవేత్త. ఆమె కాక బౌద్ధ వేదాంత ధ్యాన సన్యాసినులు ఖేమ, ఉప్పలావన, రెండవ భాస్కరుని కూతురైన లీలావతి వంటి ఆధ్యాత్మిక వేత్తలైన స్త్రీలుండేవారు.

# పేలనున్న సూపర్‌నోవా!

## అంతరిక్షంలో త్వరలో తారా విస్ఫోటం

### కీలక విషయాలు తెలియొచ్చు: సైంటిస్టులు

అంతరిక్ష వీధిలో మరో తారకు ఆయువు మూడింది. అంతర్ధానానికి అతి సమీపానికి చేరింది. ఆ నక్షత్రం పేరు బెటెల్‌గేస్. ఓరియన్ నక్షత్రమండలంలో అత్యంత ప్రకాశవంతమైన తార ఇదే. బెటెల్‌గెస్ ఓ రెడ్ సూపర్‌జెయింట్ స్టార్. అంటే ఆయుఃప్రమాణం దాదాపుగా ముగింపుకు వచి?చన నక్షత్రమన్నమాట. అయితే కొన్ని దశాబ్దాలుగా అంతరిక్ష శాస్త్రవేత్తలను ఆకర్షిస్తోంది. ఎందుకంటే అంత పెద్ద నక్షత్రమై ఉండి కూడా ఇది చూసేందుకు ఓ తోకచుక్క మాదిరిగా కనిపిస్తూ ఉంటుంది. దాని ఒక కొస నుంచి తోక మాదిరిగా వాయుసమూహం సుదూరాల దాకా విస్తరించి ఉండటమే ఇందుకు కారణం. బహుశా ఇప్పటికే ఉనికిని కోల్పోయిన మరో నక్షత్రం తాలూకు శక్తిని కూడా బెటెల్‌గెస్ అందిపుచ్చుకుందని సైంటిస్టులు అంచనా వేస్తున్నారు. భారీ తారలు తమ చుట్టూ ఉన్న సంక్లిష్ట వ్యవస్థలతో ఎలా ప్రతిక్రియ జరుపుతాయో తెలుసుకునేందుకు బెటెల్‌గెస్ ఉదంతం బాగా ఉపయోగపడుతోందని వారంటున్నారు. ఈ నక్షత్రం సూపర్‌నోవాగా మారి అతి త్వరలో పేలిపోనుందని హబుల్ టెలిస్కోప్ తాజాగా ధ్రువీకరించింది. అది ఎప్పుడు జరగొచ్చన్నది వీలైనంత కచి?చతంగా అంచనా వేసేందుకు సైంటిస్టులు ప్రయతి?నస్తున్నారు.

ఏమిటా తోక?: బెటెల్‌గెస్ తాలూకు 'తోక'ఇప్పుడు శాస్త్రవేత్తల నడుమ హాట్ టాపిక్‌గా మారింది. నక్షత్రం నుంచి అది అస్తవ్యస్తంగా సుదూరాల దాకా పొడుచుకుని వచి?చనట్టుగా కనిపిస్తోంది. హబుల్ టెలిస్కోప్ తాలూకు అతి శక్తిమంతమైన పరారుణ ఇమేజింగ్ సాయంతో ఈ తోక ఆనుపానులను సైంటిస్టులు తాజాగా అతి స్పష్టంగా కనిపెట్టారు. ఈ తోక ప్రాంతం మరో నక్షత్రం ప్రభావానికి, దాని గురుత్వాకర్షణ శక్తికి లోనవుతోందని, అందుకే అస్తవ్యస్తంగా వంపులు తిరుగుతున్నట్టుగా కనిపిస్తోందని వివరించారు. "ఆ తార స్పష్టంగా హబుల్ కంటికి చిక్కకపోయినా దాని ప్రభావం మాత్రం సుస్పష్టం.



ఎందుకంటె బెటెల్‌గెస్ నుంచి బయటికి వెరజిమ్ముతున్న ప్రతి పదార్థమూ బయటి శక్తి ద్వారా ఒకరకమైన బలమైన లాగుడుకు లోనవుతోంది. చిత్రవిచిత్రమైన ఆకారాలు దాలుస్తోంది"అని వారు చెప్పుకొచ్చారు.

ఎందుకంత ప్రాధాన్యం?: బెటెల్‌గెస్ తోక తాలుకు స్వరూప స్వభావాలను సరిగా అర్థం చేసుకోవడం చాలా కీలకంగా మారనుంది. ఇప్పటిదాకా మిస్టరీగానే ఉన్న ఆస్ట్రోఫిజిక్స్ తాలూకు పలు చిక్కుముడులను విప్పడంలో ఇది ఎంతగానో దోహదపడవచ్చన్నది సైంటిస్టుల ఆశాభావం. అంతేగాక ఇలాంటి భారీ నక్షత్రాలు సూపర్‌నోవాగా మారి పేలినప్పుడు వాటినుంచి బయటికి విరజిమ్మే మూలకాలు, పదార్థాలు అంతరిక్షన్ని మరింత సుసంపన్న చేస్తాయని చెబుతున్నారు. నిజానికి బెటెల్‌గెస్ ప్రవర్తన, దాని తీరుతెన్నులు ఇటీవలి కాలం దాకా సైంటిస్టులను బాగా తికమక పరిచాయి. ముఖ్యంగా 2019ఉ20 నడుమ అది ఉన్నట్టుండి పూర్తిగా కాంతివిహీనంగా మారిపోయి అందరినీ ఆశ్చర్యపరిచింది! "అందుకే ఈ భారీ నక్షత్రం గురించి తెలుసుకుంటున్న కొద్దీ మరిన్ని కొత్త విషయాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇది నిజంగా గొప్ప విషయం"అని సైంటిస్టులు చెబుతున్నారు.

# లోయర్ బ్యాక్ పెయిన్ అసలు ఎందుకు వస్తుంది..

## దీని వెనుక కారణాలేమిటి..?



చాలా మంది జీవితంలో ఏదో ఒక సమయంలో దిగువ నడుము నొప్పి (లోయర్ బ్యాక్ పెయిన్) అనుభవిస్తారు. కొందరిలో ఇది తాత్కాలికంగా ఉండగా, మరికొందరిలో దీర్ఘకాలిక సమస్యగా మారుతుంది. సాధారణంగా కండరాల ఒత్తిడి వల్ల ఈ నొప్పి వస్తుంది అనుకుంటారు. అయితే అసలు కారణం చాలా సందర్భాల్లో లోతుగా ఉంటుంది. కారణాన్ని సరిగ్గా గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుంది. దిగువ నడుము నొప్పికి ప్రధాన కారణాలలో ఒకటి డిస్క్ సమస్యలు. వెన్నెముకలోని వెర్టిబ్రాల మధ్య ఉన్న డిస్కులు షాక్ అబ్జార్బర్లలా పనిచేస్తాయి. కానీ ఇవి బల్జ్ కావడం, హెర్నియేట్ అవడం లేదా క్రమంగా దెబ్బతినడం వల్ల తీవ్రమైన నొప్పి వస్తుంది. హెర్నియేటెడ్ డిస్క్ ఉన్నప్పుడు నాడులపై ఒత్తిడి పెరిగి కాళ్లకు వెళ్ళే నొప్పి (సైయాటికా) వస్తుంది. డిజెనరేటివ్ డిస్క్ డిసీజ్‌లో డిస్కులు పలుచగా మారి దీర్ఘకాలిక నొప్పికి దారితీస్తాయి.

### ఆస్టియోపోరోసిస్ ఉంటే..

మరొక ముఖ్య కారణం స్పైనల్ ఫ్రాక్చర్స్. వెన్నెముకలో చిన్న పగుళ్లు ఏర్పడితే తీవ్రమైన నొప్పి కలుగుతుంది. ఆస్టియోపొరోసిస్ ఉన్నవారిలో ఎముకలు బలహీనపడటం వల్ల చిన్న పనులతోనే ఫ్రాక్చర్స్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాగే ప్రమాదాలు లేదా పడిపోవడం వల్ల కూడా అకస్మాత్తుగా నొప్పి వస్తుంది. యువ క్రీడాకారుల్లో స్పాండిలోలైసిస్ అనే స్ట్రెస్ ఫ్రాక్చర్ కనిపిస్తుంది. వెన్నెముక నిర్మాణంలో మార్పులు కూడా నడుము నొప్పికి కారణం అవుతాయి. స్పైనల్ స్టెనోసిస్‌లో స్పైన్ కాలువ సన్నగా మారి నాడులపై ఒత్తిడి పెరుగుతుంది. స్పాండిలోలిస్తేసిస్‌లో వెర్టిబ్రాలు ముందుకు జరగడం వల్ల నొప్పి వస్తుంది. అలాగే స్కోలియోసిస్ వల్ల వెన్నెముక వంగి అసమాన నొప్పి కలుగుతుంది. ఇవి ఎక్కువగా తప్పుగా కూర్చునే అలవాట్లు, అధిక బరువు వల్ల మరింత పెరుగుతాయి.

### ఆర్థరైటిస్ ఉన్నవారిలో..

ఆర్థరైటిస్ కూడా ఒక ముఖ్య కారణం. ఆస్టియోఆర్థరైటిస్ వల్ల కార్టిలేజ్ దెబ్బతిని కఠినత్వం, నొప్పి పెరుగుతాయి. అంకిలోసింగ్ స్పాండిలైటిస్ అనే అరుదైన వ్యాధి యువకుల్లో మొదలై వెన్నెముక కఠినంగా మారే ప్రమాదం ఉంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లు, ట్యూమర్లు కూడా నడుము నొప్పికి కారణమవుతాయి. ఆస్టియోమైలిటిస్ లేదా డిస్క్ ఇన్‌ఫెక్షన్లు ఎముకలను దెబ్బతీస్తాయి. అలాగే క్యాన్సర్ సంబంధిత ట్యూమర్లు వెన్నెముకపై ఒత్తిడి పెంచి రాత్రి సమయంలో ఎక్కువ నొప్పి కలిగిస్తాయి. ఇవి అత్యవసర వైద్య పరీక్షలు అవసరం చేసే పరిస్థితులు. అంతేకాకుండా కిడ్నీ స్టోన్స్ కూడా దిగువ నడుము నొప్పికి కారణం అవుతాయి. కిడ్నీ స్టోన్స్ ఉన్నప్పుడు నొప్పి నడుము నుండి పొత్తికడుపు లేదా తొడల వరకు వ్యాపిస్తుంది. దీనికి తోడు వాంతులు, మూత్రంలో రక్తం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలా అరుదుగా కానీ ప్రమాదకరమైన కారణం అబ్డామినల్ అవొర్టిక్ అన్యూరిజం. ఇది పొత్తికడుపులోని ప్రధాన రక్తనాళం ఉబ్బిపోవడం వల్ల ఏర్పడుతుంది. ఇది పగిలితే ప్రాణాపాయం కలుగుతుంది, కాబట్టి వెంటనే చికిత్స అవసరం. దిగువ నడుము నొప్పి సాధారణ సమస్యగా కనిపించినా, దాని వెనుక అనేక కారణాలు ఉంటాయి. కాబట్టి నొప్పి ఎక్కువ రోజులు కొనసాగితే లేదా తీవ్రంగా ఉంటే, కారణాన్ని గుర్తించేందుకు వైద్యులను సంప్రదించడం అత్యవసరం.

# అదే జరిగితే అంతరిక్షంలో చెత్తంతా మాయం!




మీకు తెలుసా? భూమి చుట్టూ ఉపగ్రహాలు తిరిగే కక్ష్యలో బోలెడంత చెత్త పేరుకుపోయిందని?. పనిచేయని శాటిలైట్లు, రాకెట్ భాగాలు... నట్లు, బోల్టుల్లాంటివి 68 ఏళ్లుగా పోగుపడుతున్నాయని?. అర్జంటుగా తీసేయకపోతే.. కొత్తగా వచ్చి చేరే శాటిలైట్లకు ప్రమాదమని?. ఈ పని చేసేందుకు స్టార్టప్ కంపెనీ 'కాస్మో సర్వ్' అన్ని సిద్ధం చేసుకుని రెడీ అవుతోందని?.. అవునండి ఇది నిజం. 1957లో మొట్టమొదటి ఉపగ్రహం స్పుట్నిక్ ప్రయోగంతోనే అంతరిక్షంలో ఈ చెత్త సమస్య కూడా మొదలైంది. ఏళ్లు గడుస్తున్న కొద్దీ అంతకంతకూ పెరుగుతూ వచ్చింది కూడా. తాజా లెక్కల ప్రకారం.. భూమి చుట్టూ వేర్వేరు కక్ష్యల్లో ఇప్పుడు కొన్ని లక్షల సంఖ్యలో వస్తువులు పడి ఉన్నాయి. వీటిల్లో పనిచేయని ఉపగ్రహాలు మాత్రమే కాదు.. విడిభాగాలు, సౌరఫలకాలు, నట్లు, బోల్టుల్లాంటివి కూడా ఉన్నాయని అంచనా. అయితే ఏంటి? అంటున్నారా?..

సింపుల్.. ఇంకొన్ని ఏళ్లు గడిస్తే కొత్త ఉపగ్రహాలు తిరిగేందుకు స్థలం ఉండదు. ఒకవేళ ప్రయోగించినా.. ఇప్పటికే అక్కడ పోగుపడి ఉన్న వ్యర్థాల్లో ఏదో ఒకటి ఢీకొనే అవకాశాలు పెరుగుతాయి. అందుకే వీటిని అర్జంటుగా తొలగించాల్సిన అవసరం ఏర్పడింది. రెండు మూడు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి కానీ... మా కంపెనీ 'కాస్మో సర్వ్' ఒక్క దెబ్బకు రెండు పిట్టలన్నట్లు ఒక్కసారి ప్రయోగిస్తే వంద ఉపగ్రహాలను లేదంటే భాగాలను తొలగించేస్తుంది అంటున్నారు చిరంజీవి ఫణీంద్ర. ఇస్రోలో పద్నాలుగేళ్లు పనిచేసి.. అంతరిక్ష వ్యర్థాలపై ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన కమిటీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారీ చిరంజీవి ఫణీంద్ర. అంతరిక్ష వ్యర్థాల తొలగింపు అవసరాన్ని.. అందులోని వ్యాపారాన్ని గుర్తించిన ఈ శాస్త్రవేత్త గత ఏడాది ఆగస్టులో 'కాస్మోసర్వ్'ను ఏర్పాటు చేశారు. భూమి చుట్టూ తిరుగుతున్న వ్యర్థాలను ఒడిసిపట్టుకుని.. భూ వాతావరణంలోకి పంపేసి మండిపోయేలా చేసేందుకు అద్భుతమైన టెక్నాలజీ ఒకదాన్ని అభివృద్ధి చేశారు. దేశంలోనే పేరెన్నికగన్న ఐఐటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలతో కూడిన బృందం ఇప్పటికే ఈ టెక్నాలజీ నమూనాలను తయారు చేసింది. అన్ని సవ్యంగా సాగితే అతి తొందరలోనే ఈ టెక్నాలజీ పనితీరును పరిశీలించే ప్రయోగమూ జరుగుతుందని చిరంజీవి ఫణీంద్ర 'సాక్ష.కాం'తో మాట్లాడుతూ చెప్పారు.

### రొబోటిక్ చేతులు... ఓ మదర్ డిపో!

అంతరిక్ష వ్యర్థాల తొలగింపునకు కాస్మోసర్వ్ అభివృద్ధి చేసిన టెక్నాలజీ చాలా వినూత్నమైంది. ప్రధానంగా రెండు భాగాలుంటాయి. ఒకటేమో రివైవర్. గంటకు కొన్ని వేల కిలోమీటర్ల వేగంతో తిరుగుతున్న ఉపగ్రహాల దగ్గరకు వెళ్లి... నాలుగు సాఫ్ట్ రోబో చేతుల సాయంతో ఒడిసిపట్టుకుని.. భూమి వాతావరణం అంచుల్లోకి తీసుకొచ్చి వదిలివేయడం దీని పని. ఈ పని మళ్లీ మళ్లీ చేయగలదీ రివైవర్. ఇంధనం ఖర్చయిపోతే.. మళ్లీ నింపుకునేందుకు ఉపయోగించేదే 'మదర్ క్రాఫ్ట్'. సుమారు మూడు టన్నుల బరువుండే మదర్ క్రాఫ్ట్‌లో 2500 కిలోల వరకూ ఇంధనం ఉంటుందని ఫణీంద్ర తెలిపారు. మదర్ క్రాఫ్ట్‌తోపాటు, రివైవర్‌ను ప్రయోగించిన తరువాత... ఈ వ్యవస్థ దానంతట అదే పనిచేస్తుందని చెప్పారు. ఒకదాని తరువాత ఒకటిగా రివైవర్ సుమారు వంద వరకూ ఉపగ్రహాలు/భాగాలను పట్టుకుని వాతావరణంలోకి విడుదల చేయగలదని వివరించారు.

### ప్రమాదం కాదా?..

అస్సలు కాదంటారు ఫణీంద్ర. చిన్న చిన్న వస్తువులు భూ వాతావరణంలోకి ప్రవేశించిన వెంటనే అక్కడి రాపిడికి మండిపోతాయని, కొంచెం పెద్దసైజున్నవైతే.. అవి పసఫిక్ మహా సముద్రంలో మానవ సంచారం అస్సలు లేని 'పాయింట్ నిమో' వద్ద పడేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అంతేకాకుండా... ఇతర మార్గాలతో పోలిస్తే తాము అభివృద్ధి చేసిన టెక్నాలజీ సాయంతో అంతరిక్ష వ్యర్థాల తొలగింపు పది రెట్లు చౌక అని చెప్పారు. గత 68 ఏళ్లలో వివిధ దేశాలు మొత్తం 20 వేల ఉపగ్రహాలను ప్రయోగిస్తే.. రానున్న ఐదేళ్లకాలంలోనే ఇంకో యాభై వేల ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరబోతున్నాయని, ఫలితంగా వ్యర్థాల తొలగింపు మరింత ముఖ్యం కానుందని ఫణీంద్ర వివరించారు. వంద ఉపగ్రహ ప్రయోగాలు జరిగితే అందులో విజయవంతమయ్యేవి 60 శాతం వరకూ మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయని, ఇలాంటి వ్యర్థాలను ప్రయోగించిన ఐదేళ్లలోపు తొలగించాలని అమెరికా ఇటీవలే చేసిన కొత్త చట్టం కారణంగా పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారనుందని అన్నారు. ఇంకో లెక్క ప్రకారం 2031 నాటికల్లా అంతరిక్ష వ్యర్థాల తొలగింపు, ఇతర ఇన్-ఆర్బిట్ సర్వీసుల మార్కెట్ ఏకంగా 1430 కోట్ల డాలర్ల స్థాయికి చేరనుందని చెప్పారు.



### భారతదేశ లక్ష్యలకు అనుగుణంగా..

అంతర్జాతీయ అంతరిక్ష రంగంలో ప్రస్తుతం భారత? వాటా కేవలం రెండు శాతం మాత్రమేనని, కేంద్ర ప్రభుత్వం దీన్ని ఎనిమిది శాతానికి పెంచేందుకు ప్రయత్నిస్తోందని చిరంజీవి ఫణీంద్ర తెలిపారు. అంతరిక్ష రంగానికి సంబంధించిన నిబంధనలను సడలించి, ప్రైవేట్ కంపెనీలకు చోటు కల్పించిన నేపథ్యంలో కాస్మోసర్వ్ అంతరిక్ష వ్యర్థాల తొలగింపు మార్కెట్‌లో గణనీయమైన వాటాను పొందే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా రివైవర్‌ను అంతరిక్షంలో పరీక్షంచేందుకు సిద్ధంగా ఉన్నామని.. ఇంకో రెండేళ్ల కాలంలో వ్యర్థాల తొలగింపునకు సంబంధించిన తొలి ప్రయోగం జరగవచ్చునని చెప్పారు.

# పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణ వ్యవస్థకే కాదు, వీటికి కూడా అవసరమే..!



ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో ఉండే ఒక ప్రత్యేకమైన మంచి బ్యాక్టీరియా కండరాల బలం పెంచడంలో నేరుగా సహాయపడుతుందని ఈ పరిశోధన వెల్లడించింది. ఇది గట్-మసిల్ యాక్సిస్ అనే కొత్త భావనకు బలమైన ఆధారాలను అందిస్తోంది. అంటే పేగులలోని సూక్ష్మజీవుల వాతావరణం కండరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. గట్-మసిల్ యాక్సిస్ అనేది జీర్ణ వ్యవస్థ (గాస్ట్రోఇంటెస్టైనల్ ట్రాక్ట్), కండరాల మధ్య ఉండే ద్విముఖ సంబంధం. పేగుల ఆరోగ్యం కండరాల పరిమాణం, పనితీరును ప్రభావితం చేస్తుంది. అదే సమయంలో శారీరక వ్యాయామం కూడా పేగులలోని మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు దోహదపడుతుంది.

### పెరిగిన కండరాల పనితీరు..

గట్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం రోసిబ్యూరియా ఇనులినివోరాన్స్ (=శింవఎబతీఱు అఅబశ్రీఱఅఱఅశీ-తీఱఅం) అనే మంచి బ్యాక్టీరియా కండరాల పనితీరుకు సహజ బూస్టర్‌లా పనిచేస్తుందని వెల్లడైంది. ఇది కేవలం ఆహారాన్ని జీర్ణం చేయడమే కాకుండా, కండరాలు నిర్మాణం అయ్యేందుకు, సమర్థవంతంగా పనిచేయడానికి సంకేతాలు పంపుతుంది. ఇక ఈ పరిశోధనల్లో కొన్ని ముఖ్యాంశాలను కూడా పరిశోధకులు గుర్తించారు. వృద్ధుల్లో ఈ బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారికి హ్యాండ్‌గ్రిప్ శక్తి దాదాపు 30 శాతం ఎక్కువగా కనిపించిందని గుర్తించారు. యువతలో ఈ బ్యాక్టీరియా శక్తి మాత్రమే కాకుండా స్టామినా పెరుగుదలతో కూడా సంబంధం కలిగి ఉంది. ఎలుకలపై చేసిన పరీక్షల్లో ఈ బ్యాక్టీరియా ఇచ్చిన గ్రూప్‌లో గ్రిప్ శక్తి 30 శాతం పెరిగింది. మనుషుల్లో కూడా ఈ బ్యాక్టీరియా అధికంగా ఉన్నవారికి లెగ్ ప్రెస్, బెంచ్ ప్రెస్ వంటి వ్యాయామాల్లో మెరుగైన ఫలితాలు కనిపించాయి.

### కండరాలకు శక్తిని ఇస్తుంది..

ఇక ఈ బ్యాక్టీరియా శరీరంలో అమినో ఆమ్లాల వినియోగాన్ని మార్చుతుంది. ఇది కండరాలకు అవసరమైన శక్తి మార్గాలను యాక్టివేట్ చేసి, కండర కణాలు అధిక శక్తిని ఉత్పత్తి చేసుకునేలా సహాయపడుతుంది. సాదారణంగా చెప్పాలంటే ఇది కండరాలకు ఇంధనం అందించే విధానాన్ని మెరుగుపరుస్తుంది. పేగుల్లో లక్షల కోట్ల సూక్ష్మజీవులు (మైక్రోబయోమ్) ఉంటాయి. వీటిలో రోసిబ్యూరియా వంటి మంచి బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారు, వ్యాయామం తక్కువ చేసినా కూడా సహజంగా బలంగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

### పేగుల ఆరోగ్యం మెరుగైతే..

పేగుల ఆరోగ్యం మెరుగైతే కండరాల శక్తి కూడా మెరుగవుతుంది. అందుకే కొన్ని అలవాట్లు పాటించడం ద్వారా గట్ మసిల్ యాక్సిస్‌ను మెరుగుపరుచుకోవచ్చు. దీని కోసం ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఇది మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇది మైక్రోబయోమ్ వైవిధ్యాన్ని పెంచుతుంది. ప్రోబయోటిక్స్, ప్రీబయోటిక్స్ ఆహారంలో చేర్చాలి. ఇవి పేగుల సమతుల్యతను మెరుగుపరుస్తాయి. ఈ పరిశోధన ఒక ముఖ్యమైన విషయాన్ని చెబుతోంది. కండరాల పెరుగుదల కేవలం ప్రోటీన్ షేక్స్ లేదా బరువులు ఎత్తడంపైనే ఆధారపడదు. పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రోబయోటిక్స్ కూడా కండరాల బలం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఊపిరినిచ్చే 'విటమిన్‌ఉసీ'

## వాయు కాలుష్య సంబంధ వ్యాధుల నుంచి రక్షణ

## యూటీఎస్, వూల్‌కాక్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం

విటమిన్‌ఉసీ.. రోగనిరోధక శక్తిని పెంచడంలో దీనిది ప్రత్యేక పాత్ర. విటమిన్‌ఉసీ ప్రయోజనాల చిట్టా చాలా పెద్దదే. అయితే ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న వాయుకాలుష్య సంబంధ ఊపిరితిత్తుల వ్యాధుల నుంచి రక్షంచడంలో విటమిన్‌ఉసీ దోహదం చేస్తుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. వాహనాల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు, వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల వచి?చన పొగ, దుమ్ముతో కూడిన తుపానుల వల్ల కలిగే ఊపిరితిత్తుల వ్యాధుల నుంచి ప్రజలను రక్షంచడంలో విటమిన్‌ఉసీ ప్రయోజనకారి అని యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ సిడ్నీ (యూటీఎస్), వూల్‌కాక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఇటీవల ఆ?రస్టేలియాలో నిర్వహించిన అధ్యయనంలో తేలింది. పీఎంఉ2.5 కాలుష్యానికి గురైన ఎలుకలు, ప్రయోగశాలలో పెరిగిన మానవ కణజాలాలపై వరుస ప్రయోగాలు చేయడం ద్వారా విటమిన్‌ఉసీ ప్రభావాలను పరిశోధకులు పరీక్షంచారు.

### మైటోకాండ్రియాకు రక్షణ

పీఎం2.5 ప్రేరిత కణ అసమతుల్యత, వాపును విటమిన్‌ఉసీ సమర్థవంతంగా నిరోధిస్తుందని పరిశోధన కనుగొంది. కణాలలో హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుందని.. మైటోకాండ్రియా దెబ్బతినకుండా కాపాడుతుందని తేలింది. వాయు కాలుష్యం వల్ల అధిక ప్రమాదం పొంచి ఉన్న వ్యక్తులకు విటమిన్‌ఉసీ సహాయపడుతుందని పరిశోధకులు భావిస్తున్నారు. కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేసే ప్రపంచ సమస్యకు తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారంగా దీన్ని పరిగణిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే సిఫార్సు చేసిన గరిష్ట మోతాదు వరకే విటమిన్‌ఉసీని తీసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. కానీ మోతాదుకు మించి తీసుకుంటే ప్రమాదమని.. వైద్యుల సూచన మేరకే స్వీకరించాలని స్పష్టం చేశారు. అదే సమయంలో వాయు కాలుష్యం వల్ల కలిగే నష్టాలన్నింటినీ తొలగించగల అద్భుత పదార్థం ఇది కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

### ప్రాణాలను హరిస్తోంది..

గాలి నాణ్యతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పీఎంఉ2.5 స్థాయి ఏడాదిలో ఒక్కో క్యూబిక్ మీటర్‌కు 40 ?పమైక్రోగ్రామ్స్ వరకు ఆమోదయోగ్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఇది 5 ?పమైక్రోగ్రామ్స్ మించకూడదు. పారి?టక్యులేట్ మ్యాటర్ (పీఎం)ఉ2.5 అంటే 2.5 మైక్రోమీటర్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసంగల కణ పదార్థం. ఇది మానవ జుట్టు కంటే దాదాపు 30 రెట్లు చిన్నగా ఉంటుంది. వాహనాల నుంచి వెలువడే పొగ, ధూళి గాలిలోకి కలిసి ప్రాణాలను హరిస్తున్నాయి. ఈ కణాలు చాలా చిన్నవి కాబట్టి ఊపిరితిత్తులు, రక్తప్రవాహంలోకి ప్రవేశించి గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, అకాల మరణాలను గణనీయంగా పెంచుతున్నాయి. వాయు కాలుష్యం ధూమపానం కంటే ప్రమాదకారి. స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ నివేదికఉ2025 ప్రకారం ఎయిర్ పొల్యూషన్‌తో ప్రపంచవ్యాప్తంగా 2023లో 79 లక్షల మంది మరణించారు.

ప్రపంచవ్యాప్తంగా విటమిన్‌ఉసీ అమ్మకాల విలువ 2024లో రూ.19,800 కోట్లు

2030-34 మధ్య విక్రయాల విలువ రెండింతలు దాటుతుందని మార్కెట్ అంచనా

ప్రయోజనాలు ఎన్నో..

చర్మ ఆరోగ్యానికి కావాల్సిన కొల్లాజెన్ ఉత్పత్తికి, కణాలు దెబ్బతినకుండా రక్షంచడానికి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా విటమిన్‌ఉసీ పనిచేస్తుంది.

దీర్ఘకాలిక వ్యాధులు, గుండె సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఎముకలు, రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచడంలో దోహదపడుతుంది.

గాయాలను నయం చేయడంతోపాటు మహిళల్లో వంధ్యత్వాన్ని ఎదుర్కోవడంలో తోడ్పడుతుంది.



# హంగామా..ఆర్భాటం లేని తెలుగు హీరోయిన్!



హీరోయిన్లు అయ్యారంటే? వాళ్ల బ్యాక్ గ్రౌండ్ స్ట్రాంగ్ గానే ఉంటుంది. ఆ మాత్రం సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి రారుబిజినెస్ మెన్ కుమార్తెలు..ఆర్మీ ఆఫీసర్ల కూతులు ..రాజకీయ నాయకుల కూతుళ్లు కనిపిస్తుంటారు. దాదాపు అంతా హైఫై ఫ్యామిలీ నుంచి వచ్చిన వారే ఉంటారు. వారి కెరీర్ ఎలా ఉండాలి? అన్నది స్కూల్ డేస్ లోనే డిసైడ్ అయిపోతుంది. అందుకు తగ్గట్టు ప్రణాళిక సిద్దం చేసుకుని తాము అనుకున్న రంగంవైపు వెళ్తుంటారు.అలాంటి కుటుంబాల నుంచి వచ్చిన వారంతా దాదాపు గోల్డ్ స్పూన్ అన్నట్లే ఉంటారు. చిన్నప్పటి నుంచి కష్టాలనేవి లేకుండా పెరుగుతారు.

**శ్రీలీల వాళ్లకి భిన్నంగా:**

కార్పోరేట్ స్కూల్స్.. కాలేజీల్లో చదువులు ముగిస్తారు. అటుపై మోడలింగ్, యాడ్స్ అంటూ మెల్లగా సినిమాల్లోకి వస్తారు. నటిగా సక్సెస్ అవుతారా? లేదా? అన్నది తర్వాత సంగతి. హీరోయిన్ గా మ్యాకప్ వేసుకోవడం మాత్రం తప్పనిసరి. దాదాపు నార్త్ సహా సౌత్ లో తమిళ నాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఎక్కువగా కనిపిస్తుంటారు. ఆ ప్రాంతాల నుంచి హీరోయిన్లుగా దిగుమతి అయ్యేవారు..ప్రత్యేకించి నార్త్ నుంచి వచ్చే వారు కాస్త ఆర్భాటంగానే కనిపిస్తారు. కానీ తెలుగు హీరోయిన్ శ్రీలీల మాత్రం అలాంటి వారికి భిన్నం అంటుంది.

**నలుగురిలో కలిసే నటి:**

చిన్నప్పటి నుంచి తాను ఎలాంటి కష్టాలు.. సమస్యలు..ఇబ్బందులు లేకుండా పెరిగినా? గోల్డ్ స్పూన్ లా ఉండటం మాత్రం తనకు ఎంత మాత్రం నచ్చదంది. చాలా సింపుల్ గా లైఫ్ లీడ్ చేయడం ఇష్టమంది. హంగామా, ఆర్భాటం చేయడం...ఇంగ్లీష్ లో పుట్టి పెరిగిన అమ్మాయిలా రకరకాల స్లాంగ్స్ లో మాట్లాడటం ఇలాంటివి చేయడం తనకు నచ్చవంది. ఇంట్లో సాధారణ తెలుగు అమ్మాయిలా ఉంటానంది. తల్లిదండ్రులతో నడుచుకునే విధానం




గానీ...ఇతర కుటుంబ సభ్యులతో మెలిగే విధానం అంతా చాలా సింపుల్ గా ఉంటుందని తెలిపింది.

**శ్రీలీల డౌన్ టూ ఎర్త్:**

చుట్టు పక్కల వారితోనూ..తెలిసిన వారిన ఆప్యాయంగా పలకరిచండం వంటివి చిన్న నాటి నుంచి తనకున్న అలవాటు గా పేర్కొంది. తానేదో సినిమా నటిని అని మూతి బిగించుకుని మూల కూర్చోవడం...బిల్డప్ లు కొట్టడం తనకు అస్సలు అలవాటు లేవంది. తానెంత సరదాగా ఉంటాను అన్నది సోషల్ మీడియాలో తన పోస్ట్ చేసిన వీడియోలు చూస్తే అర్దమవుతుందని తెలిపింది. శ్రీలీల చెప్పిందంతా అక్షర సత్యం. ఈ తెలుగు నటి ఎంతో డౌటన్ ఎర్త్ ఉంటుంది.




## ప్యారడైజ్ నుంచి కాయదు లోహర్ లుక్ విడుదల




నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయదు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ÷ూఒ÷ఎ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది.

# స్వయంభు టీజర్‌కు భారీ స్పందన




టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' ఏప్రిల్ 16న విడుదల కాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.




# థాయ్ అందాల నడుమ నైరా స్కిన్ షో



తెలుగు సినిమా 'ఆ ఒక్కడు'తో 2009లో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నైరా బెనర్జీ. మొదటి సినిమా పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అయినా కూడా ప్రయత్నాలు ఆపలేదు. తదుపరి ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగు సినిమాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటించింది. కానీ అక్కడ, ఇక్కడ ఆశించిన స్థాయిలో విజయాలను దక్కించుకోలేక పోయింది. రామ్ చరణ్ హీరోగా నటించిన ఆరంజ్ సినిమాలో స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చింది. అది కూడా ఈమెకు ఆఫర్లు తెచ్చి పెట్టడంలో విఫలం అయింది. తెలుగులో ఈమె చేసిన సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఇప్పటికీ ఈమెకు తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు లేదని చెప్పాలి.

మలయాళం, కన్నడం, తమిళ్ భాషల సినిమాల్లోనూ ఈమెకు ఆఫర్లు వచ్చాయి. కానీ అవేవి ఈమె కెరీర్‌కి టర్న్ తీసుకు రాలేక పోయాయి. దాంతో 2017 నుంచి సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. కన్నడంలో ఈమె నటించి పులి సినిమా చివరిది. వెండి తెరకు దూరంగా ఉంటున్న నైరా బెనర్జీ బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చింది. బుల్లి తెరపై ఈమెకు మంచి స్పందన లభించింది. 2019 నుంచి బుల్లి తెరపై ఈమె సందడి కొనసాగుతోంది. హిందీ టీవీ షోలు, రియాల్టీ షో ల్లో ఈమె పాల్గొనడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఉన్నప్పటికీ ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాకపోవడంతో ఇప్పటి సినిమాల్లో సక్సెస్ దక్కించుకోలేదు. కరోనా సమయం నుంచి సినిమాలకు దూరంగా ఉంటున్న ఈమెకు చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరిస్తుందని తెలుస్తోంది. అయితే సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా థాయ్‌లాండ్‌లో సెయిలింగ్‌కు వెళ్లాను అంటూ కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అక్కడి అందాలను పంచుకున్న నైరా తన అందాల విందును చేసింది. నైరా అందాలకు నెటిజన్స్ చూపు తిప్పుకోలేక పోతున్నారు. ఈ మధ్య కాలంలో నైరా బెనర్జీ సోషల్ మీడియాలో ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తోంది. అందమైన పింక్ బికినీలో ఈమె చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందమైన థాయిలాండ్‌లో అంతకు మించిన అందమైన నైరా బెనర్జీ అందాల ఆరబోత ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ఇంత అందంగా ఉంటే ఎలా అమ్మడు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. ఏకంగా ఆరు మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటిది ఇప్పుడు ఈ ఫోటోలతో మరోసారి ఆమె వైరల్ అవుతోంది. నైరా ఇంత అందంగా ఉన్నా సినిమా ఇండస్ట్రీలో రావాల్సిన గుర్తింపు దక్కక పోవడం నిరాశను కలిగిస్తుందని చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తన్నారు. నాలుగు పదుల వయసుకు చేరువ అవుతున్నా కూడా ఈ అమ్మడి యొక్క అందాల జోరు మాత్రం తగ్గడం లేదు.

## సూపర్ హిట్ ఫ్రాంచైజీ

# హీరోయిన్ బిగ్ ట్విస్ట్..!






బాలీవుడ్‌లో హిట్ సినిమాల ఫ్రాంచైజీల జోరు నడుస్తోంది. ఈ మధ్య కాలంలో పలు ఫ్రాంచైజీ సినిమాలు వచ్చి పాజిటివ్ రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అందుకే ముందు ముందు రాబోతున్న ఫ్రాంచైజీ సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' ఫ్రాంచైజీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దాంతో డాన్ 3 సినిమా కోసం చాలా కాలంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. డాన్ 2 వచ్చి దశాబ్ద కాలం దాటిన నేపథ్యంలో ఈ ఫ్రాంచైజీలో మూడో పార్ట్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ మధ్య డాన్ 3 అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే. డాన్ 3 లో షారుఖ్ ఖాన్ కాకుండా రణ్వీర్ సింగ్ నటించబోతున్నాడు. ఇప్పటికే ఆ విషయమై అధికారిక ప్రకటన వచ్చింది. అయితే సినిమాలో కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్స్ పలువురు కనిపించబోతు న్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. డాన్ 3 సినిమాను ప్రకటించిన సమయంలో రణ్వీర్ సింగ్‌కు జోడీగా ముద్దుగుమ్మ కియారా అద్వానీని ఎంపిక చేయడం జరిగింది. దాదాపు ఏడాది క్రితమే టాక్స్ నడిచాయి. ఆ సమయంలో కియారా అద్వానీ డాన్ 3 లో నటించేందుకు ఆసక్తి కనబర్చింది, అంతే కాకుండా ఆ సినిమా షూటింగ్ కోసం ఎదురు చూస్తున్నట్లు సన్నిహితులతో చెబుతూ ఉండేది. డాన్ 3 షూటింగ్ ప్రారంభంలో జాప్యం జరగడంతో పాటు, కియారా అద్వానీ గర్భవతి కావడంతో సందిగ్ధం నెలకొంది. డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ నటించాలంటే సినిమా మరో ఏడాదిన్నర నుంచి రెండేళ్ల సమయం వెయిట్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే కియారా అద్వానీ ప్రస్తుతం గర్భవతి కావడంతో, ఆమె బిడ్డకు జన్మనిచ్చి, కొన్నాళ్ల విశ్రాంతి తీసుకునే వరకు వెయిట్ చేయాల్సి ఉంటుంది. అందుకే కియారా అద్వానీ స్థానంలో మరో హీరోయిన్‌ను ఎంపిక చేసే విషయమై మేకర్స్ చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ స్థానంను కృతి సనన్ భర్తీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఆరంభం నుంచి ప్రారంభం కాబోతున్న డాన్ 3 షూటింగ్‌కి కియారా అద్వానీ పాల్గొనే అవకాశాలు లేవు. అందుకే ఈ సినిమాలో ఆమెకు బదులుగా బాలీవుడ్‌లో ఈ మధ్య ఫుల్ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ కృతి సనన్ ని ఎంపిక చేయడం జరిగిందని తెలుస్తోంది. ఈమధ్య కాలంలో కియారా అద్వానీ పలు సినిమాలను గర్భం దాల్చడం వల్ల వదులుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. వాటన్నింటిలో డాన్ 3 ఖచ్చితంగా చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా చెప్పుకోవాలి. వార్ 2 సినిమాతో రాబోతున్న కియారా అద్వానీకి డాన్ 3 మిస్ కావడం కెరీర్‌లోనే బిగ్ పాయింట్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి. కియారా అద్వానీ 2027 వరకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేవని ఆమె సన్నిహితులు అంటున్నారు. కియారా అద్వానీ మాత్రం ఎప్పుడు రీ ఎంట్రీ అనే విషయాన్ని క్లారిటీ ఇవ్వలేదు.

# తమ్ముడు టైటిల్ కోసం నాగార్జున పెద్దమనసు




సినీ పరిశ్రమలో సినిమా టైటిల్స్ మారడం, ఒకరి దగ్గరున్న టైటిల్ మరొకరు తీసుకోవడం చాలా సాధారణ విషయం. ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ అయిన టైటిల్‌ను అవసరమైతే రిక్వెస్ట్ ద్వారా లేదా పరస్పర అంగీకారంతో మార్పిడి చేసుకోవడం తరచూ జరుగుతూనే ఉంటుంది. అలాంటి అరుదైన, ఆసక్తికర సంఘటనల్లో ఒకటి పవన్ కళ్యాణ్ మరియు నాగార్జున మధ్య జరిగిన 'తమ్ముడు' టైటిల్ వ్యవహారం. 'తొలిప్రేమ' భారీ విజయంతో పవన్ కళ్యాణ్ కెరీర్ ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వెళ్లింది. ఆ వెంటనే దర్శకుడు అరుణ్ ప్రసాద్ తో కలిసి ఆయన చేసిన సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, పవన్‌ను యూత్ ఐకాన్‌గా మరింత బలపరిచింది. ముఖ్యంగా పాటలు, స్టైల్, యాక్షన్, కామెడీ అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 'తమ్ముడు' అనే టైటిల్ మొదట నాగార్జున వద్దే ఉంది.

ఆయన, హరికృష్ణ కలిసి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ప్లాన్ చేశారు. ఆ కథకు 'తమ్ముడు' అనే టైటిల్‌ను నిర్ణయించి ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ కూడా చేయించారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ సినిమా కోసం నిర్మాత శివ రామకృష్ణ ఆ టైటిల్‌ను నాగార్జునను అభ్యర్థించగా, ఆయన సానుకూలంగా స్పందించి 'తమ్ముడు' టైటిల్‌ను ఇచ్చేశారు. తరువాత నాగార్జున తన సినిమాకు 'సీతారామరాజు' అనే టైటిల్ పెట్టుకున్నారు. ఆ చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించింది. ఇదే సమయంలో పవన్ నటించిన 'తమ్ముడు' కూడా భారీ హిట్ అయింది. ఇది టాలీవుడ్‌లోని సానుకూల వాతావరణాన్ని, కళాకారుల మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది.

# 'పుష్ప' జోడీ మరోసారి?



పుష్పరాజ్‌గా అల్లు అర్జున్... శ్రీవల్లిగా రష్మిక కలిసి 'పుష్ప' సినిమాలతో చేసిన సందడి అంతా ఇంతా కాదు. మరొకరిని ఊహించుకోలేం అనేంతగా ఆ పాత్రల్లో ఒదిగిపోయారు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకి హైలెట్‌గా నిలిచింది. విజయవంతమైన ఆ జోడీ మరోసారి తెరపై సందడి చేయనున్నట్టు సమాచారం. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ కథానాయకుడిగా ఓ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో ముగ్గురు కథానాయికలకి చోటుందని సమాచారం. ఓ కథానాయిక దీపికా పదుకొణే ఎంపికయ్యారు. మరో పాత్ర కోసం మృణాల్ ఠాకూర్ దాదాపుగా ఎంపికైనట్టు సమాచారం. మరో కథానాయికగా రష్మిక నటించనున్నట్టు సమాచారం. ఇదివరకు జాన్వీ కపూర్ పేరు వినిపించింది. అయితే చిత్రబృందం రష్మిక మందన్నతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. అన్నీ కుదిరితే ఈ జోడీ మరోసారి తెరపై సందడి చేయడం ఖాయం. అల్లు అర్జున్ - అట్లీ కలయికలో సినిమాపై రోజుకొక ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. హాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరోని ఇందులో ఓ కీలక పాత్ర కోసం సంప్రదించినట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగుతోంది. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న ఈ సినిమాని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

Printed, Published and Owned by GATTU MAHESH, Printed at M R PUBLICATIONS, # 6-3-1880, Vanasthalipuram, Rangareddy, Telangana, 500070, EDITOR: GATTU MAHESH, JANAMVOICE PUBLICATIONS, 2-80/A, VILL: ADAVISRIRAMPUR, MANDAL: MUTHARAM, DIST: PEDDAPALLI, TELANGANA , 505184. RNI NO: TGTEL/26/A0383, CELL: 8008398069, MAIL ID: janamvoicedaily@gmail.com